నా టక ము

యిందు ధరించు పాత్రములు



పురుషులు

భజనచేయు బాలురు

సూత్రధారుడు

అశ్వపతి—మద్రదేశపు రాజు

సుబుద్ధి అశ్వపతిమంత్రి

భూసురులు, పురోహితులు

మద్రదేశపు ప్రజలు

నారదుడు—త్రిలోకసంచారి

ద్యుమత్సేనుడు—సాళ్వదేశాధిపతి-అంధుడు

సత్యవంతుడు—ద్యుమత్సేనుని పుత్రుడు-కథానాయకుడు

స్త్రీలు

నటి

మాళవి—అశ్వపతి భార్య

సావిత్రీ—అశ్వపతికుమార్తె-కథానాయికి

భద్రాంగి—ద్యుమత్సేనుని భార్య

సరోజిని } సావిత్రి చెలికత్తెలు
కనకాంగి }

సావిత్రీదేవి—కాళి-రవికులవేల్పు

మద్రదేశస్త్రీలు.

ఇంకా సమయానుకూలముగా వత్తురు.

శుభమస్తు—అవిఘ్నమస్తు.

శ్రీమద్గురుచరణారవిందాభ్యాంనమః

సావిత్రీ పరిణయము

మొదటి భాగము

గణేశ ప్రార్థన

కం॥ శ్రీపార్వతి ప్రియనందను నేపారంభ జింతుమ్మందు నెల్లప్పుడు నా
లోపముదీర్చి ప్రేమను కాపాడుమటంచు గొలతు కరిశిరధర్మునిన్॥

తోడీరాగము—ఏకతాళము

నెరనమ్మితి-కరిరూపధర॥ నెర॥ మొరవినవేరముక్కంటివరపుత్ర॥ నె॥
2 ముందుగాను నీకు వందనంబుజేతు-సుందరాంగనాకు త్రోవకడ్డు
రాకు॥ నె॥ 3 ఘోరపాపనాశ-కర్తారసర్పభూషా-పరమభక్తపోష
పాలించుప్రముదుభాష॥ నె॥ 4 ముజ్జగంబులాకు మూషికంబునెక్కి-
గుజ్జువేల్పనాకు-కోర్కెలిచ్చువాకు॥ నె॥ 5 విద్యలాకునీవు-విఘ్న
నాయకుడవు రద్దుశాయబోను-రమ్మిబ్రోచుటకు॥ నె॥ 6 రామ
దాసపాల-స్వామిజాలమేల-మోముజూపవేల-మ్రొక్కుచుంటిచాల॥

సరస్వతీ స్తోత్రము

2 ముఖారి—ఏకతాళము

కరుణించి దయజూపు-కమలభవురాణి-నెరనమ్మియున్నాను-నిత్య
కల్యాణి॥ క॥ 2 ముందుగా నేజేతునమ్మానిరతంబు-వందానంబుల్
నీకు మోశారదాంబ॥ క॥ 3 కోకీలవలె కంఠస్వరము నాకిమ్మా-
ప్రాకాటముగ తల వాకీటరమ్మా॥ క॥ 4 గానావిద్యానాకు-కరు
ణాతోనిమ్మా-వీణావినోదా నీవేదిక్కుసుమ్మా॥ క॥ 5 ముద్దూకవి
తంబిచ్చి మరచితివమ్మా-అద్దానితోడూ వాక్కందామునిమ్మా॥ క॥
నీజనులాకెల్ల దిక్కు-నీవమ్మా-వీణాస్వరమూ రామదాసూని

శ్రీ హరిభజన నాటకము

3 అడుగుకీర్తన

పరమాభక్తాలారిరండి-హరిస్మరణ మరువక జేసుకొండి॥ ప॥ కర తాళములుబూని పరిపరివిధముల-హరికీర్తనలుపాడి-అడుగు వేదా మండి॥ ప॥ 2 కాలూనివలజిక్కకండి--శ్రీ లోలుని-భజనా చేయండి-రంగ ఆలోచించకమీరు అందామయిటురండి- మేలగు మార్గాము మీకుజెల్పెదనండి॥ప॥ 3 పిన్న పెద్దలుగూడుకొండి-యిం దున్నా చిరతలు పుచ్చుకొండి॥ రంగ॥ అన్నలారా నాదు విన్నాప మాలించి-పన్నగశయనుని భక్తితో వేడండి॥పర॥ 4 వట్టిమాటలు గావు సుండి-మీరు యిష్టాముతో వేగరండి॥ రంగ॥ పుట్టా రామా దాసుబోధాలు వినండి-దుష్టాబుద్ధులునూని దైవమునునమ్మండి॥ప॥

[ప్రవేశము సూత్రధారుడు]

సూత్ర:—సభ కలయం గనుంగొని, సభాసదులకు నమస్క రించి) సభాసదులారా!

సీ॥ సకలశాస్త్రంపు సారాంశమను సుధగ్రోలెడి హరిభక్తకోటులార!
అనయంబుధర్మమే న్యాయమార్గంబనినరులపోషించుపుణ్యాత్ములార!
తప్పులున్ననుమీరుదయనాదరించుడీ తనయులవలెజూచిధన్యులార!
పసిబాలురముపిద్యప్రావీణ్యులముగాముపాలించుడయ్యాసద్భక్తులార!

గీ॥ బ్రహ్మక్షత్రియవైశ్య శూద్రాదులార పిన్నపెద్దలు మీరెల్ల ప్రియము తోడ
పరగ సావిత్రికథమీరు భక్తితోడ వినియుసంతసమందుడీవీనులార!

సీ॥ అగమగమానాట హరిబట్టి బంధింప ప్రాజ్ఞులౌ విబుధ కిరాతులార!
మాధవుగీతముల్ మధురత్వ బాడెడు నతులగాయకపరభృతములార!
త్రిజగత్ప్రభుమహిమ తెలియంగవర్ణించి పలికెడు సత్కవిభట్టులార
శ్రీవిష్ణుపాదాబ్జ చింతనమధుపాన కర్తలౌ భ[illegible]

సావిత్రీ పరిణయము

॥ శమదమదయాది గుణగణచయముగలిగినవరలుజనులార! విద్భక్తిశోడ కతనుజూచినవానినే కాననమున పట్టిచేకొన్న సావిత్రిపరిణయంబు॥

చెలీ! ఇటురమ్ము.

[ప్రవేశము నటి]

నటి:—నాథా! ఏమిది! చిత్రము. కరతాళంబులచే బాలురు నృత్యము జేయుచుండిరి. ఈసభ కన్నులపండుగ వలె అలంకరించుటకు కారణమేమి? త్వరితముగా సెలవిమ్ము. నా మనస్సున అంతకంతకు సంతోషము హెచ్చుచుండెను. ఈ వేడుక యేమియో చెప్పుము. నన్నానందింపజేయుము.

సూత్ర:—చెలీ! చెప్పెద. సావధానవై వినుము. ఇది శ్రీహరి భక్తులు మనోల్లాసముచే గావించు క్రొత్తనాటకరూపభజనచేయుటకు అలంకరించిరి. ఈ ప్రపంచంబున భక్తులు అనేకవిధములుగా భగవంతుని గుణాతిశయములు వర్ణించుచు, చదువుచు, వ్రాయుచు, భక్తిరసంబగు ఇతిహాసంబులు జెప్పుచు కాలము భగవద్భక్తిచే గడపుచుండిరి. ఇందు భాగవతమున శుకయోగీంద్రుడు పరీక్షన్మహేంద్రునకు జెప్పిన కథలలో పతివ్రతా మహాత్మ్యమను సావిత్రీచరిత్రలో అశ్వపతి సంతతిలేక విచారించుటయును, పుత్రార్థియై కాళినిగూర్చి తపంబుజేయుటయును, కాళి ప్రత్యక్షమై వరంబులొసగుటయును, అంత సావిత్రికన్నియ పుట్టుటయును, ఆ కన్నియ స్వప్నమున చక్కని పురుషునితో గూడి కాపురముజేసినటుల కలగాంచుటయును, అంత నారదుండతని వృత్తాంతమంత దెల్పుటయును, రాజ్యంబు శత్రువుల కోడి అడవిని వసించియుండిరని చెప్పుటయును. ఇంతేకాక పెండ్లియాడిన సంవత్సరముకంటె బ్రతుకడని చెప్పుటయును, అంత అశ్వపతి వల [illegible]యును, సావిత్రి అతని గాక అన్యుల వరించనని ప్రతిజ్ఞబూను [illegible] మెచ్చి దీవన లిచ్చుటయును, పెండ్లి చేయుట

నిశ్చయించి అడవి కేగుటయును, శత్రులచే నోడిన సాళ్వరాజు దార
పుత్రునితో ననుభవించిన కష్టంబులును, సత్యవంతుడు వారల
పోషించుటయును, సావిత్రిని [illegible]నివచ్చు అశ్వపతిని శత్రుండని
కోపించుటయును, వారలగాంచి భాషించుటయును తరువాత సావిత్రీ
సత్యవంతులకు వివాహము చేయుటయును అడవిలో సత్యవంతునకు
సావిత్రిని చెప్పజెప్పి మరల మద్రదేశము వెడలి పోవుటయును
వెల్లడించి భక్తజనామోదంబుగా భక్తిరసంబొల్క చందంబున
మారేడుబాక నివాసుండును, శ్రీపతి పదభక్తుండును అయిన పుట్టా
రామదాసుగారిచే రచియింపబడిన శ్రీ హరిభజనరూపకముగా సావిత్రీ
పరిణయ మను నాటకరాజము నిప్పు డుపయోగించుటకు ప్రయ
త్నించుచుండిరి. మనముకూడా సహాయులమై ఆ కార్యమును నెర
వేర్చెదము రమ్ము.

నటి:—నాథా! అతడంత గొప్పవాడా యేమి? ఇదివరకు
రామపట్టాభిషేక మొకటియు, రెండవది సత్యభామగర్వభంగమను
హరికథారూపకముగా, సావిత్రీచరిత్ర నారదుడు సత్యభామకు చెప్పుట
హరిభజనకీర్తనలు రచియించెను. ఇదిమూడవదియా? అతనికి చదువు
కొద్దియని వింటిమి. ఏమిఆశ్చర్యము!

సూత్ర:—చెలీ! నీకేకాదు. ఇది అందరకుఆశ్చర్యమే. ఏమన్నన
అతనిని చూచినవారెవ్వరును యిట్టివాడని పోల్చలేరు. అతని కెల్లప్పుడు
అతి భక్తిరసమైన కథలు వినుటయు, చదువుటయు, వ్రాయుటయు
మొదలగు భగవత్కథలందు సంతుష్టియే గాని యిప్పటి జనులవలె
ప్రజల నాక్షేపించుచుండక,

గీ॥ పరులదారాధనంబుల భ్రాంతిగొనడు సారిదిమస్తులదాల్చి తాదిరుగఁ
బోడు! పరగగర్వముతోడ విద్వాంసుననుడు భగవదాసక్తిచే [illegible]
భక్తుడౌచు॥

సావిత్రీ పరిణయము

నటి:—ప్రియా! ఈ చరిత్రమిన్న ప్రయోజన మేమైన కలదా? లేదా వక్కాణింపుము.

సూత్ర:—చెలీ! లేకేమి? ఈ సావిత్రికథ విన్న వారికి గలుగు ఫలితము చెప్పుటకు వేయినోళ్ల శేషునికైన సహస్రవత్సరంబులు పట్టును. అయినను నా శక్తికొలది యీ సభాసదులకు తెలిపెదను. నీవుకూడా వినుము.

కీల్వాణి రాగము—ఆదితాళము

అన్నలారగండి యొక పుణ్యకథను తెల్పెదను॥ అన్న॥ చిన్నవాడ నాలోపములున్నా మన్నించుడి ఓ॥అన్న॥ 2 తప్పులుమన్నించుడి మీతనయులరీతిగ జూడుడి-గొప్పవారలనుగాము కృపా రసంబుంచండి॥అన్న॥ 3 భక్తులారయీచరితము పతివ్రతామాహాత్మ్యము-ముక్తిజేరుమార్గము భవలతనుదెంచులవిత్రము॥అన్న॥ 4 ఆడదాని కథయని మీ రనుమానంబుంచకండి-మూడులోకములను యిట్టి మగువ గానరాదండి॥ అన్న॥ 5 కలలోజూచినవరుని-కావించెను యీమె పెండ్లి-కాలునిమెప్పించి తెచ్చె పతిజీవము లక్షణంగ॥అన్న॥ యేలించెను మగనిచేత యేడీ రాజ్యము నురల చూలిమె ప్రత్యేకముగా సృష్టించెను యీకన్యను॥ అన్న॥ 7 బద్ధకించి మీరలు అశ్రద్ధ జేయబోకుడయ్య-ముగ్ధుబాల యవ్వనకౌమార వృద్ధులార మీరు శ్రద్ధగ మేమందరి మీ ప్రొగ్దుజరుపుచారిత్రము॥అ॥ 8 స్వామికి భక్తుడు పుట్టా రామదాసు రచియించిన--సావిత్రీ నాటకమును చక్కగ మే మొనరింతుము॥ అన్న॥

వ॥ చెలీ! మనకు చాల తడవాయెను. అశ్వపతిమహారాజు పత్నీసమేతుండై వచ్చుచుండెను. మనము త్వరితముగా బోవుదము రమ్ము. ఆలశించకుము.

నటి:—అట్లయిన నడువుము. (నిష్క్రమింతురు)

శ్రీ హరిభజన నాటకము

రంగము — అశ్వపతి మందిరము

[ప్రవేశము అశ్వపతి, మాళవీదేవి]

అశ్వపతి: — చెలియా! సకలవైభవములుండియు పుత్రసంతతి లేమిం జేసి మనజన్మ సార్థకంబు లేదాయెగదా!

కాంభోజిరాగము — రూపకతాళము

ఇంతీ మనకిక యెందుకు-సంతతి లేనట్టి బ్రతుకు॥ యిం॥ పంతమూని శ్రీకాంతుడు చింతనొందజేసె తుదకు॥ యిం॥ 2 అంత్యకాలమందు మనల ఆదరించువార లెవరు-సంతతి గల్గనివారికి సద్గతి లేదని యందురు॥ యిం॥ 3 ముప్పుగడచువరకు యెట్టితిప్ప లనుభవించవలెనో-యెప్పటికేగతిపట్టునో యెంచ నెవరు శక్యమౌను॥ యిం॥ 4 రాజ్యమేల-భోగమేల-రమణీ యిక సౌఖ్యమేల-పూజ్యుండైనట్టి యొక్క-పుత్రుడుండి నంతెచాలు॥ యిం॥ 5 కటకట మన వంశమెల్ల కడసారము నొందెను-కఠినాత్ముండైన బ్రహ్మ-కుటిలుండై నను సృజించె॥ యిం॥ 6 తరుణీ యికనేమిచేతు-ధరలో మా రేపుబాక పురభక్తుడు రామదాసు వరదుని దయరాదాయెను॥ యింతీ॥

మాళవీదేవి: — నాథా! మీరిట్లు చింత మునింగియుండుటకు నేనే కారణముగదా! ఏలయనిన సంతానవిహీననైన నాజన్మ నిరర్థకంబుగదా! అయినను

ఉ॥ సంతతి లేనిజన్మ పతిసౌఖ్యమెరుంగని ముద్దుగుమ్మ బల్
వింతలుగల్గు బొమ్మ కడు వేడుకెరుంగని మాచకమ్మ మీ
చింతనుయున్నకొమ్మ మిము చింతలనొందగజేసెనమ్మ యీ
కాంతయె కారణంబనుచు కట్టడి బ్రహ్మయిట్లు సృష్టి జేసెనో॥

వ॥ ఈ తుచ్ఛురాలినిగాక మరొక్క కన్యను వరించిన మీ వంశము నిలచియుండునేమోకదా!

అశ్వ:— ప్రాణనాయికీ! దైవమాయ తెలియ నెవ్వరితరము. ఆబ్రహ్మ మన లలాటమున నెట్లులిఖించెనో యదితప్పునా? ఎంతవారికైనను పూర్వజన్మకృతము దాటవశమా? అదియెట్లనిన చెప్పెదవినుము.

ఉ॥ భేషుమనంగ నల్దెసలు పెంపగు కీర్తివహించి యీ ప్రజా
పోషణ జేయుచుండి యొకపుత్రునికైనను నోచనైతి యే
దోషము పూర్వజన్మమున దుష్టుడనై యొనరించినానో సం
తోషము లేదు జన్మకిక తొయ్యలి సంతతి లేకయుంటచే॥

6 ధన్యాసిరాగము—ఆదితాళము

ప॥ ఈజన్మకిక నిహపరసౌఖ్యము లనుభవింతునా నేను॥ యీ॥
అ॥ పూజనీయులగుపుత్రులుగలయారాజులలో మోమెత్తగలన ఛీ॥ యీ॥
2 నిండుసభను బల్ దండిభూపతులు మెండు వేడుకల నొందుచుండినను॥ బిడ్డలెందరనిన-వట్టిగొడ్డుమోతుననా-యిక వారొడ్డిపల్కగలనా-నే మోమెత్తి చూడగలనా-బల్ కొండలబోలెడు రాజులమధ్యను-వుండగలన నాబ్రతుకికేల ఛీ॥ యీ॥ 3 భూపతినై నేరాజ్యమేల-యీ కాపులందరు జూచుచుండయో-పాపాత్ముని ముద్దుపెట్టి నే పల్కుట నోచగలేదు-యిక నాకీదుర్దశపోదు-యీజన్మకు సంతతి లేదు-భువినొచ్చెనాకు అపవాదు-ఛీ! పాపుడనై యీజగతియందు నే బ్రతికెదనా యీప్రాణమువిడతున॥ యీ॥ 4 కమలభవుడు ధర నీరఘువంశము కడతేర్చుటకే నను సృజియించెనో-కాదన్నను నే పూర్వజన్మమున-క్రూరకర్మమే దొనరించితినో-కరుణ యొకింతయును లేదు-నను కాచిబ్రోవ దయరాదు-యేగతిపట్టునో యికముందు-యెటుమోమెత్తను భువియందు-యీ జగతిలో రామదాసుని బ్రోచెడి శ్రీపతికైనను జాలిగలుగదు॥ యీ॥

సావి:— నాథా! మీరే యిట్లు చింత మునిగియుండ నేనెట్లు [illegible] నాపూర్వకర్మఫలమేయనితోచుచున్నది. యేమనిన

ఉ॥ క్రిందటిజన్మమం దెవరొ కీడ్పడిపుత్రులకోసమేడ్వ వా
నందముతోడ జూచితినొ నాకపుడట్టులవ్రాసె బ్రహ్మ నీ
సందియుమేల నేనిపుడు సంతతి లేకను చింతనొందగా
నందరుజూచి నవ్వెదరు యాయఘ మూరక పోవునే ధరన్॥

అశ్వ:—చెలియా! మన మెంతవిలపించినను ప్రయోజనము లేదు. మన మిద్దరము యిట్లు గుంగుచుండిన మనల నోదార్చువా రెవ్వరు? ఆ భగవంతుని కరుణాకటాక్ష మెట్లుండునో తెలియదు. మన మిట్లు విచారించుట యెనదైనను విన్న పుత్రసంతతి లేక ఈ రాజు రాజ్యపాలనంబుకూడ మరచెనని అందురు. ఈ అపనింద కూడ తలపై కెక్కును. కావున నే సభ కేగెదను. ఇక నీ చింత విడువుము.

(నిష్క్రమింతురు)

రంగము—కచేరి



[ప్రవేశము అశ్వపతి, మంత్రి, పురోహితుడు, ప్రజలు]

అశ్వ:—సుబుద్ధీ! మన రాజ్యమున ప్రజలెల్ల సౌఖ్యమేనా? వార్త లేమైనను గలవా చెప్పుము.

సుబు:—అయ్యా! మన రాజ్యంబున ప్రజలెల్లను వాసవునింబోలి ఐశ్వర్యమున దులదూగుచుండిరి. కాని యెల్లప్పుడు మిమ్ముల గూర్చియే యిట్లు విలపించుచుండిరి. మేమునిన పుత్రులబోలి ప్రజల పాలించుచు ధర్మమున రాజ్యమేలుచున్న రాజు వృద్ధుండాయెను. ఇక మనల పోషించు పుణ్యాత్ము లెవ్వరోయని మన ప్రజలు—

గీ॥ మద్రపతి జూడ నెంతయో మంచివాడు పుత్రసంతతి లేదు యా
పుడమిపతికి
ధాత్రిపాలన మెవరికీదల చెనంచు చెప్పుకొనుచుండి రెల్లరు చిత్రముగను॥

అశ్వ:— ఈ వాదు కూడ నెత్తికెక్కెనా! ఇక యెట్టి వాక్యంబులు వినవలెనో. దేవా భూసురోత్తమా! నా జన్మ నిష్ఫలము గదా! పుత్రసంతతి లేనికారణంబున ఈ వైభవంబెల్ల అడవినిగాచిన వెన్నెలాయెగదా! నా బ్రతుకెల్ల అప్రయోజనమేగదా. యేలయనిన

ఉ॥ భానుడులేనిదుర్దినము భక్తియుక్తిలేని పూజయున్
కానలగాచు వెన్నెలయు కన్యలకున్ బతిలేని ప్రేమయున్
హీనునితోడ చెల్మియును యేమి సువాసనలేనిపుష్ప సం
తానము లేని జన్మమును తథ్యముగా నివి వ్యర్థసహజామి॥

కావున నావంటివానికిహపరసౌఖ్యంబు లేదని పెద్దలు చెప్పిన పలుకులు జ్ఞప్తికివచ్చి నా హృదయంబు తల్లడిల్లుచుండెను. నే జేసిన కార్యమెల్ల నిష్ఫలమాయెను. యేమనిన—

గీ॥ తీర్థయాత్రలవెంబడి దిరిగినాడ సత్రములుగట్టి దానముల్ సలిపినాడ
చేతులారగ ధనము వెచ్చించినాడ ఫలములేదాయె నేజేయు పాప
మేమొ?

కావున యీ మోడిబ్రతుకుపై రోసియుంటిని. తెరవేమియు గానరాదు ఇంకేమిజేయువాడను. ఈ నింద నెట్లుభరింతును.

భూసు:— రాజా యిక చింత విడువుము. అయినను మనము యత్నము జేయుచుండవలయునుగదా! తరువాత భగవదానుగ్రహము. కావున నా యూహ కిట్లు తోచెను ఈ రహస్యంబు చెప్పెదవినుము. ఈ రాజ్యంబెల్ల మంత్రికి నొప్పజెప్పి నీవు పత్నీసమేతుండవై మన పురంబున కుత్తరదిశనున్న యడవిలో గల కాళి గుడిదగ్గర చేరి తదేక నిష్ఠతో తపం బాచరించిన మీ కులదేవత యగు సావిత్రి నీ కోర్కె చెల్లించునని నాకు తోచెను. కావున యెప్పటికేది ప్రాప్తించునో తెలియదు. గాన నీవు,

7 డైలాగు, ఆనందభైరవి—ఆదితాళము

భూసు:—

పల్ల॥ తపసునాసల్పునూ రాజా యికను॥ తప॥

అను॥ యిపుడుబోయి సావిత్రిదేవి నీ యిష్టదేవతను నిష్టతోడ॥ తప॥

చర॥ అంశజాతిగోడి గూడి నీవు బలి యండవానలని యెంచకమదిలో-
నింకుభ క్తితోడ-కాలు పెడుగుడి గాడ-మెంత తపను జేయుచుండ-
దేవత-మెచ్చును దయవచ్చును వరమిచ్చును॥ తప॥

అశ్వ:—

చేసెదదేవా-తపసుపోయి చే॥ ఈసుడనీవని దోచుచుండెనో భూసు
రోత్తమా నిష్టతోడ॥ చే॥ 2 హాసవురాజ్యముబాలినట్టి యీవైభవ
మేలనునాకు నా దోషమెల్ల బాయుటకు-సంతోషముతో కులదేవ
తయగా సావిత్రి కూర్చి సావిత్రమెంచి॥ చే॥ 3 కామ క్రోధ లోభ
మోహములెల్లను నేఖండించి-మదమాత్సర్యంబులుద్రుంచి-సావిత్రి
దిక్కు-యనియెంచి-మీ పల్కులెల్ల మదినుంచి-ఈ పురమువీడి-నా
తరుశిగూడి-కారడవినుండి కాళిని వేడి॥ చే॥ 4 కూరిమితో
శ్రీసూరెమబాకపురమునుండు నివాసు-డగుపుట్ట రామదాసుకవి
కోర్కెలొసగు పరమేశు-పట్టివేడి-నే నిష్టబూని-నా యిష్టదేవతను
సంతుష్టిగొనే॥ చే॥

మంత్రిదరికేగి సుబుద్ధి యిటు వినుము.

8 డైలాగు, జంగ్లా—ఆటతాళము

అశ్వ:—

వినుమంత్రివర్య-వనములకేగి వచ్చేదనయ్యా॥ వి॥ చనువుమీరగ
రాజ్యమెల్లను వినయముగ పాలించుమికను-తనయులాకై బోవు
చుంటిని మనమునా నే దీక్షబూని॥ విను॥

సుబు:—

అడవులకేల-పుడమిని మంత్రు లేలూటమేల॥ అ॥ యిడుములా

నేలచాల బడలికచే ఎండవానల-పుడమిసురులా మాటలేలా-
బుడుతలిక్కడ నుంటికగ్గర॥ అడ॥

అశ్వ:—

పుత్రులకొరకూ-సావిత్రిగూర్చి తపమునల్పుటకూ॥ పుత్రు॥ మిత్రుడా
నే బోవుచుంటి నమాత్యుడా యిక అస్తమాడకు-ఉత్తరాదిశనున్న
యడవి పవిత్రమనె-భూసురుకు తపముకు॥ విను॥

సుబు:—

చింతానువిడుము సంతతిగొని-సౌఖ్యాలుగన్ము॥ చి॥ సంతతము
శ్రీ రామదాసుని-సౌఖ్యమొందగ జేయుదేవుని-అంతరంగమునందు
నిడుకొని-అరగిరన్మా వరములను గొని॥ అడ॥

అశ్వ:—భూసురునిదరికేగి, భూసురోత్తమా! మీ వాక్యము
నా వీనుల బడినప్పుడనే అతి దరిద్రునకైశ్వర్యము వచ్చినట్లును, నిరు
పేదకు నిక్షేపము దొరకినట్లును నాకమితసంతోషము బొడముచున్నది.
ఇక నాకు సెలవొసంగుడు. నే బోయివచ్చెదను. మీ యాజ్ఞ శిరసా
వహించియున్నవాడను. (చేతులు జోడించును)

భూసు:—ఇష్టఫలప్రాప్తిరస్తు. నీకోర్కె ఫలించుగాక. త్వరగా
వరములు గొనిరమ్ము.

అశ్వ:—సుబుద్ధీ! సభ చాలింతము. (నిష్క్రమింతురు)

రంగము—మాళవి మందిరము

[ప్రవేశము—మాళవి]

మాళ:—ఆహా! ఈ దినంబున నా నాధునికి సంతోషసూచ
కంబులు బొడముచున్నవి.

[ప్రవేశము—అశ్వపతి]

అశ్వ:—చెలీ! ఈ దినంబున నొక సంతోషవార్త వింటిని.
అప్పటినుండియు నా కానందం బుప్పతిల్లుచున్నది.

మాళ:—నాథా! ఏమి ఏమి! త్వరితముగా సెలవిమ్ము. మన మంత ధన్యులమా! చెప్పిన పుణ్యాత్ము లెవరు?

అశ్వ:—చెప్పెదవినుము. నే సభ కేగి విచారించుటజూచి, అందు నొక భూసురుండు మనపాలి దైవమై యిట్లు వచించెను. అది యెట్టి దనిన,

ఉ॥ పుత్రులు లేక చింతను బొందగ నేలను రాజ్యభారము‌న్
పాత్రుని మీదనుంచి యొక పట్టపుదేవితో కూడబోయి సా
విత్రిని గొల్చి ఘోరముగ వేడ్క తపంబొనరింపుచుండు నా
ధాత్రీసుతుండు బల్కె నల దేవత మా కులవేల్పు యే జుమీ!

కావున త్వరితముగా పైనముగమ్ము.

మాళ:—నాథా! అట్లయిన యిదే మీ వెంట వచ్చుచుంటిని. నా కింతకన్న సౌఖ్యమేల! నేటికిగదా సంతోషవార్త మీ వాక్కున వింటిని. ప్రాణనాథా! నడువుము.

9 అడుగుకీర్తన

తపసుగా జేయగ నెంచి లేనపుడు—సావిత్రిని గొల్చి॥ త॥ కృపజూచును మా కులదేవతయని—ఘోరంబగు కాంతారము జేరి॥ త॥ 2 ఎండ వానలకు వొంతయు నోడక—నిండు వేడుకతో నిష్ఠబూనితా॥ త॥ 3 సంతానముపై భ్రాంతితోడ యీ—కాంతా కాంతులు యేకాంతముగా॥ త॥ పుట్టాన్వంశము యిష్ట దేవతైనట్టిదేవి నే నిష్ఠతో వేడితి॥

(నిష్క్రమింతురు)

రంగము—అరణ్యము

[ద్యుమత్సేనుడు, భద్రాంగి, సత్యవంతు నెత్తుకొని ప్రవేశింతురు]

ద్యుమ:—ప్రాణసఖి! ఎంతలో యెట్లుమారినది. కాలవైపరీత్యము తెలియ నెవ్వరితరము. హా! చిత్రకేతా! ఎంతపని జేసితివి.

ఈ ఘోరకాంతారమున నేమియు పాలుపోవుటలేదు. ఈ బాలుని నెట్లుగాచుకొందును. హా! పరమేశ్వరా! ఏది తెరవు. హా! చెలీ!

10 జాలికాంభోజి—రూపకతాళము

ఎంతడాగి యున్నావు మికను-సుందరాంగి వనమునందు॥ ఎం॥ • నాదమా
నెటుగాంతు నా వృద్ధాంధులైయుండి నునను॥ ఎం॥ 2 సందులేని
ముండ్లపొదలు-చెప్పతరముగాని రాళ్లు-నుండలైచరియించుమృగ
ములనుధ్య నీ కాంతారమందు॥ ఎం॥ 3 ఆలీగోను పెద్దపులుల
కేకలూ వినవచ్చుచుండెను-భీకరా-భల్లూకములా ఘూకలూ యిటు
దిరుగుచుండును॥ ఎం॥ 4 పుత్రు నెత్తుకు నుసలులాకు నేత్రమూలే
కానరావు-రాత్రులెట్లు గడపెదామొ శత్రుడిట్లా జేసెనునలా॥ నెం॥
5 దారి తెలియదు కారుటడవిది-పూర్వకర్మము దప్పవశమా-నీర
జాక్షుని వేడుకొన్న-క్రూరబాధలు తప్పనేమో॥ ఎం॥ 6 ధరణిలో
శ్రీరామదాసుని-కరుణజూచెడు పరమపురుష-చరణములు నెర
నమ్మితిమి మొరనవినుమా శ్రీగిరీశ॥ ఎం॥

వ॥ ఆహా! కాలమహిమ తెలియ నెవ్వారితరము. హా! ప్రాణసఖీ!

సీ॥ సౌధాంతరంబుల సంతసించెడువారు ఘోరకానంబున గుందవలసె
అతులభక్ష్యాన్నములనుభవించెడువారు కాయగసరులతో గడుపవలసె
పూలపాన్పులపైనపొలుపుగాంచెడువారుకటికిరాళ్లనునిద్రగాంచవలసె
ధర్మమార్గంబున ధర నేలువారలు దిక్కు-లేక నడవి దిరుగవలసె

గీ॥ అక్కటా చిన్నిబాలునీయడవియందుభూమిపైబండజేయగాపోరుబెట్టు
బ్రతుకుపైరోసి యీ ఘోరబాధలన్ని కంట్లులేనట్టి మనంజేరె కాల
మహిమ॥

భద్రాం:—హా! ముద్దులతనయా! నీ కీయరణ్యమసీమ మృదు
శయ్యలాయెనా? (పరుండబెట్టును)

11 నాదనామక్రియ—ఆదితాళము

ప॥ ఏమిసేతు పుత్ర యీ భూమిపైన నిద్ర॥ ఏమి॥

అ॥ స్వామిమహిమచే నీకింత సౌఖ్యము య్యెహా నేను॥ ఏమి॥ 2 చ॥ భామ
లెల్ల నిన్ను య్యాల పాన్పుపై బెట్టియు నుయ్యాలల-కోమలమగు నీరూపము
కోర్కె దీర వర్ణించి సంతసించగాను-నిన్నెంతో ముద్దుగాను-పెంచెద
ననుకొంటిగాని-కాల కాలకర్మము తెచ్చె నహహ॥ ఏమి॥ 3 బండరాళ్లపై
నిన్నిటు-పండగ విధివ్రాసెన-హా యెండవానలకు నిన్నిటు యిడు
ములు బడజేసెన యీ-కొండపైలనకుమారు చింతల గుందగ నేనోసి
తినా-కన్నులేని వృక్షములకై కాళ్ళ మొదళ్ళద్రోసి-యీ ముండ్లపొదల
దాసి-నీ మోముసుఖముపోయె-యిటుపాడగ నిను జూసి-యెటులుండ
గలను శ్రీభాసి॥ ఏమి॥ 4 యేమిసేతునయ్య యింక యే తెరవును
గానరాదు-నోముఫలముగాబోలును న్యాయమొకటిలేదు-నా మన
మున నీకష్టము లెన్న మనపురాదు-రామదాసు నేలినట్టి స్వామికి
దయరాదు-యీ కష్టమెకపోదు-యిక మనకుదిక్కులేదు-నేనెటుల
మోర్చియుందు-యింక దేనిజరుగునో తెలియదు॥ ఏమి॥

ద్యుమ:—ప్రాణసఖీ! భగవన్మాయ తెలియ నెవ్వారితరము. మనమిట్లు విచారించిన ఓదార్చువారెవ్వరు-మనకా భగవంతుడే సహాయము. దిక్కులేని వారలకు దీనరక్షకుడు, ఆపద్బాంధవుడు, ఆ సర్వేశ్వరుడేదిక్కు. కావున కష్టసుఖము లెల్లప్పుడు ఒక్కతీరునయుండవు. అయినను యిట్టికష్టము యిదివరకు మనబోంట్లనేకులు అనుభవించి తుదకు కీర్తిని గాంచలేదా? అందులో మనమొకలెక్కయా?

గీ॥ ఘనహరిశ్చంద్రుడేమున్న కాడుగాసె నలుడుకలిమాయచే విపినాళికరిగె
బలముగల్గినపాండవుల్ బడిరిశ్రమలననుభవించకతప్పనాయజునివ్రాత॥

వ॥ కావున అట్టివారలకంటె మనమధికులమా? ఇక నీచింత విడువుము. బాలునిబ్రతుకుదెరవాలోచించుము. ఆ దైవము యేదియో

రొయొక తెరవు జూచుకొనుచున్నా? (అంత సత్యవంతుడు లేచి) అమ్మా! అమ్మా! నే నిద్రపోతుంటే యీ పువ్వులతో తలోకి తీసుకొచ్చేరా? నన్ను లేపలేదె?

భద్రా:—అయ్యో! తనయుడు కేలకావన మనుకొనుచుండెను (బిడ్డతో) నాయనా! కాదు. అడవియిది.

సత్యా:—ఇక్కడికెందుకొచ్చేము.

భద్రాం:—శత్రువులు మనరాజ్యము నపహరించి అడవికి పో జేసిరి. తనయా!

సత్యా:—అయితే యిక యేమిచేయను. మీకు నేత్రములు లేవు. నడువలేరు. వృద్ధులు. నాన్నా! నీవు, మాఅమ్మ, నేను యీ చెట్టుకింద నీడలో కూర్చుందాము రండి. నేను ఆ చెట్టెక్కి పళ్లు కోసియిచ్చెదను. ఎందుకూర్చున్నారు. అమ్మా! ఈ చేతిని నీవు పట్టుకో. నాన్నా! ఈ చేతిని నీవు పట్టుకో అని తల్లిదండ్రుల చెరి రొయొక చేతితో పట్టుకొని మెల్లగ నడపించును. (నిష్క్రమింతురు)

రంగము—కాళిగుడి

[అశ్వపతి, మాళవి ప్రవేశము]

అశ్వ + మాళ:—(చేతులుజోడించి)

ఉ॥ అంబ సమస్తలోకముల నాదర మొప్పగ బ్రోచునట్టి దు
ర్గాంబ మదీయవాంఛితము లన్నియుదీర్పవె వేడుకొందు లో
కాంబ మహేశ్వరీ కరుణగైకొని బ్రోవవె దీన దాసులన్
సంబర మొప్ప నీకిపుడు సాగిలిమ్రొక్కితి లోకపావనీ!

12 ఆనందభైరవి—ఆదితాళము

అ॥ నమ్మితినితల్లీ మముబ్రోవ రమ్మ యోకల్పవల్లి॥ న॥ నమ్మితితో
మా కులదేవతవనిచాల భక్తిపరుమిల్లి-నిన్ స్మరియించితిమో తల్లీ-
నీకృప మాపై నెదజల్లి-వేవేగరమ్మ యింతెసమయమమ్మ-కోర్కెల

నిమ్మ-కులవేల్పువమ్మ॥ న॥ 2 సంతతిలేకను చింతమునిగి నీచెంత జేరితీవమ్మ-పంతమేల నికపరమాత్మా-మము పాలించగరావమ్మ-నే భక్తితో వేడితినమ్మ-మాభారము నీదెగదమ్మ-మా నేరము లెంచక రమ్మా-పారాసనేత్రీ-సౌందర్యగాత్రీ॥ నమ్మి॥ 3 నిక్క-ముగా నీకన్నను మాకిక దిక్కెవ్వరె సావిత్రీ-మ్రొక్కి వేడితిని మా వంశంబును-నిలువజేయుసావిత్రీ-దయతో రమ్మ వమ్మోల-శ్రీరామదాసకవిపాల-ముక జాలముసేయుట మేల-పాలించ రమ్మ కరుణాలవాల॥ నమ్మి॥

[అశ్వపతికి ఘోరాకారములో కాళి ప్రత్యక్షమగును]

సీ॥ మిన్ను కొప్పుగ బెట్టి మేలుపాపిడిదిద్ది చామంతిపూవుగా చంద్రునుంచి
నిగనిగచుక్కల్ నింగిముక్కలుపుచ్చి సూర్యభాను పాపిట బొట్టుబెట్టి
కులపర్వతంబులు కుచకుంభములు జేసి తనువెల్ల యునురోమవతిగనొప్ప
నాస్తి పరాంగిముల్ నవలుగా ధరియించి తోడనెధర పీఠముగనమ్చ
పేకపదనులపాతాళలోకములర అవయబ్రహ్మాండమెల్ల తానగుచునపుడు
అశ్వపతి జ్ఞానదృష్టిలో ననవరించి యండదిగంబుగ ప్రత్యక్షమయ్యె కాళి॥

13 శ్రీరాగము—రూపకతాళము

పరమాత్మా నిన్నుపొగడ తరమా యెవ్వరికైనను॥ పర॥ నరుడను నేనెంతవాడనమ్మా కోర్కెలనిమ్మా॥ పర॥ 2 ఆకాశము కొప్పు బెట్టి-అందమున శశిపువ్వుబెట్టి-లోకాధారునిసూర్యుని పాపిట బొట్టుగ బెట్టి-నీ కేతగు-తారావ్రజమెల్లనున్ చెక్కిళ్లు॥పర॥ 3 గిరులే నీకుచ ద్వయంబు తరులే నీ రోమంబులు-జలధినీకు యుదరంబు-ధరణ్యే నీపీఠమింక-చరణములెంచగనింక-స్వర్గ మత్స్యపాతాళము-దుర్గ యయ్యె నాదృష్టికి॥పర॥ 4 హరిహరబ్రహ్మలునీవే-ఆధారివి-బ్రోవు మింక-పరిపరివిధముల వేడితి పరమాత్మా సావిత్రీ-కోమల మగు నీరూపము కానియాడగ నేజాలా-రామదాసకవిపాలా-నీ మహాత్వ మెన్నజాల॥ పర॥

కాళి:—రాజా! నీభక్తికిమెచ్చితి. కోరుకొనుమువరము.

అశ్వ:—అమ్మా! సంతతికై వచ్చినాడ. అనుగ్రహింపుము. తల్లీ! ఇంతకన్న నాకేమికావలయును. ఇంతేచాలు.

కాళి:—రాజా! నీకొక కన్యక గలుగును. దానిపుణ్యంబున తరువాత పుత్రులం బడయగలవు. పురంబున కేగుము.

(కాళి అంతర్ధానమౌను)

అశ్వ:—ఆహా! చెలీ! నేటికిగదా ధన్యులమైతిమి. ఇక బోవుదము నడువుము. (నిష్క్రమింతురు)

(సంధి) తోహరా

సంతసించి యారాజుభార్యతో సౌఖ్యముగాపురిజేరి
కొంతకాలమును గడచినపిదపన్ కూతురుగల్గిన వారు
పుడమిసురులరావించి గొప్పగా భూదానంబులు జేసి
నుడివె నిట్లనుచు యాబాలికకు నామమేర్పడగజేసి
దేవివరంబున బుట్టెనుగనుక-దీవించియును వారు
సావిత్రీయని నామంబిడికీ సంతసమున పలుమారు॥

వ॥ అంత నబ్బాలిక దినదినప్రవర్ధమానయై శుక్లపక్షచంద్రునిం బోలి తేజరిల్లుచు ఒకదినంబున చెలులతో గూడి వనవిహారార్థమై చని బాల్యక్రీడల నాటలాడుచు కాలముగడుపుచుండెను.



రంగము—కేళికావనము



[ప్రవేశము సావిత్రి, చెలులు]

సావి:—చెలులారా! ఈ వనమెంత సౌందర్యముగా నుండెనో చూచితిరా? మొన్న మనముజూచిన మొగ్గలన్నియు వికసించి చెట్ల కందముగొల్పుచుండెను. ప్రతివస్తువు యింతియేసుమా! కాలంబొచ్చు నరికి మారుచుండును.

చెలి:—అన్నియు అననేల. నీయందే యిట్టిచిన్నెలు గాన్పించు చుండెను. మాతో మరుగుమాటలేల? మునుపటివలె నీవుంటివా? నీవలెనే అవియు మారెను. ఇందు వింతేమి?

సావి:—చాలు చాలు. నీపల్కులు చిత్రము. నాయందేమి జూచితివినీవు? నీమాటలెప్పుడుయిట్టివే. నేనేమిమారితినో చూపుము.

చెలి:—ఇంకా చూపవలయునా? బాల్యమువిడచి యవ్వనదశ ప్రారంభించెను. రేపటినుంచి మగనికై వెదుకవలయును. నీ యభిప్రాయము నీవే వెల్లడిజేసుకొనుచుంటివి.

సావి:—ఓసీ! నీవు నన్ను హేళనంబుజేయుట కేమిగాని నాకు చాలా బడలికగానుండెను. మనమేడపై నిద్రించెదమురమ్ము.

(మేడపై నిద్రింతురు)

సంధి

సీ॥ శత్రులకునునోడి సంపదగోల్పోయి యుగ్రాటవులయందునున్నవాని
తల్లిదండ్రులనెంతో దయనాదరించుచుమూపుననిడుకొనిమోయువాని
దీర్ఘబాహులుగల్గి దివ్యశరీరుడై భుజమునగొడ్డలి బూనువాని
క్రూరమృగావళి కూలంగనేయుచు శిష్టసంరక్షణం జేయువాని
గీ॥ పరిణయంబాడి పతిని కేల్ బట్టినట్లు స్వప్నమునుగాంచి మేల్కొని సరసుపటము
వ్రాసిముద్దాడుచుండనావారిజాక్షి చెలులుదరి కేగునంతటసిగ్గుజెందె॥

సావి:—(నిద్రనుండి ఆతురతతో లేచి పటమువ్రాసును. దిక్కులు పరికించి సిగ్గునభినయించును)

చెలి:—(దరికేగి) సరోజనీ! చూచితివా? సావిత్రి యిట్లుండె నేమి? పలుకరించుము.

సరో:—సావిత్రీ! సావిత్రీ! పలుకవేమి?

సావి:—(మోమువంచి పలుకకుండును)

14 అ. పగు కీర్తన

చెలి:- బాలారో యిటులుండనేల-మాతో భాషింపు సద్గుణశీల॥ బా॥
మేలా యిది మాతోడ మాట్లాడ వసియేల-నీలవేణిరో మాపై
నీకీకోపమేల॥ బాలా॥ 2 చింతానొందగ నేమివింత-మాకు
చెల్పుము నీవు పెవ్వంత॥ రంగ॥ కాంతా నీమనసు భ్రాంతి
యేమోగాని-కాంతిరిగెను మోము కళలు కారి పదియేమే॥ బా॥
3 మొక్కేద మోబాల నీకు-కోర్కె నిక్కముగా చెల్పు
మాకు॥ రంగ॥ అక్కారో నీపాద సన్నిధాన మొకమాని-చక్కాగ
చెల్పుము సర్వము మాతోను॥ బాలా॥

సావి:— చెప్పుటకు సిగ్గగుచున్నది. చెప్పిన మీరాక్షేపించెద
రేమో? ఇక తప్పునా?

సీ॥ ప్రాణనాథుండు నను చాల భంగపుచ్చె చెలియ నేనెట్లు మనగలను నా
చెలిమికాని
పరిణయంబాడిసౌఖ్యము బడయకున్న బ్రతుకు నాకేలయీభువి భద్రమేల?

చెలి:— అయ్యో! ఇది యేమివింత. నీపతి యెవరు? నిను మోస
బుచ్చు టెవ్వరు? నీకు పెండ్లి యయ్యెనా? ఛూ చెలి వాని నరాంగి! నా మాట
మీరు త్రోసివేసిరి. ఇందాక నేననలేదు. ఇట్టి నూటను యవ్వనదశ.
చాలు చాలు సావిత్రీ! ఈ మాట యెవ్వరైన విన్న నవ్వుదురు. నిద్ర
మేల్కొనిన మగడొచ్చెనా యేమి! చిత్రము.

సావి:— నన్నాక్షేపించిన సరియే కాని యిక చెప్పక తప్పునా?
చెప్పెద వినుడు.

15 జైలాంగు, ఖిల్వా—ఏకతాళము

ప॥ అక్కలారవినుడు యొకచక్కని కలగంటినేడు॥ అక్క॥
అ॥ నిక్కముగా వివరించెద నెలతలార మీతోడను॥ అక్క॥

చ॥ చుక్కలరేనికి మించిన సొగసుకాడు నన్ జేరి-చెక్కిలినొక్కియు
ముద్దిడి-గ్రక్కున కౌగిట చేర్చెను-నిక్కముగా నేనాతని-ప్రక్క
నుండ మేల్కొంటిని॥ అక్క॥

చెలి:-2 నీగుణ రాజపుత్రి కలనిజముగునా సావిత్రీ॥ తగు॥ దిగులొందగ
నేల నింక చింతమీనుస్రుకూ బాలా॥ తగు॥ పగలుజూచినట్టివింత-
లగుపడు నికల భ్రాంతి-నగినగ బనిలేదు స్వప్న-వాంఛ విడుము
మోహకాంతా॥ తగు॥

సావి:-3 మాకిప్పటికేమియూహబల్ ముద్దగుబడి రెనురోము॥ మా॥ వృద్ధఘుల
సేవలోని పసనున మేమిద్దరము-ముద్దాడుచ్చటలాడుచు ప్రొద్దు
గడపితిమి నిజముగ॥ అక్క॥

చెలి:-4 నిశ్చయగాదు వినుము-కన్యకాస్త్రీరత్నమ్మ నీవు॥ నన్వా॥ పుష్పలవిలు
కాడు మను నొప్పనేయు శరములుంచే-చిప్పన నీ మోము నాటి
స్వప్నమువలె నోచెనీకు॥ తగు॥

సావి:-5 సందియంబులేదు ఆసుందరుడే నానాథుడు॥ సం॥ మందయాన
మూడు నాలని అందమొల్ల ప్రాసితిని-యేమన్నను నావరుండు-
యితడే యని నమ్మియుంటి॥ అక్క॥

చెలి:-6 కలలన్నియు నిజము-అవి కనుగొన ముఖతరము॥ కల॥ పలువిధ
ములుదోచుచుండు-మేల్కొంచినమాయచుండు-యిలలో శ్రీరామ
దాసు నేలువాని మాయలివి॥ తగు॥

సావి:—(మంచముపైనున్న చిత్రపటము దెచ్చి చూపును)

16 కల్యాణి—ఆదితాళము

చూచితివా చెలియ-ఈ సొగసుకాని సౌందర్యము॥ చూ॥ భూతల
మున యీతని సరిపోలిన పురుషులు లేరే॥ చూ॥ 2 అమరనాయ
కుడని నే అందము వర్ణించెద నా-కమలనేత్రి దేహమెల్ల కన్నులుండె
నాకపలికి-సమముగాదు ఈతనితో సరిపోలదు శశినాథుడు॥ చూ॥

3 బాలామణి చూడు మితడు-భానుండని భ్రమసితి నా-వల
యాకారంబుంగను కమలాప్తుం డితడుగాడు-చలవల రేడును కాడు
షడ్దశకలలొప్పుచుండె॥ చూ॥ 4 కోమలి ఈ వన్నెకాని-కాము
నితోఁబోల్చెదమా-భామినశరీరుండై పూలశరముఁదిరుగుచుండు॥ చూ॥
5 తరుణీ ఈ పురుషునితో పరిపోల్పఁగనెవరు లేరు-ధరలో ఈతనిసాటి
యితడే యని యెంచవలయు-అరమర లేదే యింకను అతడే నా
నాథుండు॥ చూ॥ 6 కన్నెలార నేను యీ వన్నెకాని తప్పయిక
అన్యుల నే వరియింపను-అతివలార నిజమికను చెన్నుమీర రామ
దాసుకవినిబ్రోచు దైవంబౌ పన్నగారివాహనుని పాదమాన చెప్పు
చుంటి॥ చూ॥

17 మలయమారుతం——త్రిశ్రజాతి

చెలు:——

బాలా మేలౌన యీ కలలన్నియు నిజములౌన॥ బాలా॥ వాలాయ
ముగ నీవిటు పిలుగాని కోర్కె-గోరనేలా-గుణశీలా-ఇది మేలా-
చాల్ చాలు రాచ॥ బాలా॥ 2 వెర్రియూహలోఁబడి యిటు-చుర్రు
మనుచు మాపై కనులెఱ్ఱజేయ మూర్ఖత నీ కోర్కె-మానుబాలా-
కల్లకందనట్టిమ్రానుపండ్లకాసలేల-నీవట్టిచాచనేల-నామనవినుమో
ముద్రబాల॥ బాలా॥ 3 నరపతికూతురవీవు సరివారలువిన్న నవ్వు-
మొరవిను నీ వెరుగవు- ఆలోచించుముదవ్వు-ఓ కాంత సిగ్గుచేటు-
పలుకులెన్నను నగుబాటు-నీ భ్రాంతివిడచిపెట్టు-ఓ యింతీ జనకుడు
తిట్టు॥ బాలా॥ 4 మున్నెవరైనను స్వప్నముగన్నవారి దెమ్మను
చును-అన్నవారుయుండిరఓ-అతివా నీకేతోచెన-విన్నవించు చెలియ।
మా కందరకును దెలియ-ఓ కన్నియ శ్రీ రామదాసు కవివరదుని
మాయదెలియ॥ బాల॥

సావి:——మీకు దెలియజెప్పవలయునా! చెప్పిన తెచ్చెదరా?

ఉ॥ బాణునిపుత్రి స్వప్నమున భావజునందనుగాంచి కోరి బల్
జాణగు చిత్రరేఖగని సంగతిదెల్పగ నామెపోయి క
ళ్యాణుల రాజపుత్రుల మహాద్భుతలీలరచించి చూపినన్
ప్రాణసఖుఁ గనుంగొనియె పైదలి కృష్ణుని పౌత్రునంతటన్॥

ఇది నిజమేనా లేక వట్టి మాటయా! నాతో లేదని బొంకు చుంటిరి. మీరు నా ప్రాణసఖుండున్నచోటు తెలిసినచెప్పుఁడు లేకున్న యూరకుండుఁడు. అంతియేకాని నాకిది కూడదని బోధించకుఁడు. (అని చెలుల కొట్టబోవును)

చెలు:—ఇది యేమివింత. నీవిట్లు కానిపట్టుపట్టిన మే మేమి చేయుదుము.

18 సావేరి—ఆదితాళము

ఏమిమనవిజేతు ఓ కోమలి నీ తలిదండ్రులకేమి॥ ఈ భామలెల్ల నాపుత్రికి బోధించిరి యనితిట్టును॥ యే॥ 2 భూమిని కుంభాండు పుత్రి బోలువారలముకాము-సామాన్యపుస్త్రీలము మా శక్యము నీ కోర్కె-దీర్చజాలమమ్మ మేము-మనమిల్లుచేరెదాము-నీ తలిదండ్రికి జెప్పెదమో-పల్లవపాణిరో వినుము॥ యేమి॥

చెలియా సావిత్రీ! నా మాటవిని నీవిట్టికోర్కెలు మానుము. నీ కిది మంచికాదు. నీ కేమియు తెలియదు.

3 రాక్షసకోర్కెలుగోరిన శిక్షించును మీజనకుడు-కక్షనుబూనుట మాపై-కాంతపాటిగాదు-మచ్చకంటి నీ పల్కులుమానుము యిది మంచికాదు॥ బా॥ 4 ఇలలోజూచినట్టి వారికెవ్వరికీ రూపులేదు-అలివేణిరో యీ పురుషునియెన్నగ వినలేదు-కలలోజూచినట్టివాని గోరవీలులేదు మీకులధర్మముగాదు-చెలియా నీకిది తెలియదు॥ యే॥

చెలు:—మన మిల్లు చేరుదమురమ్ము. మీ తలిదండ్రులతో జెప్పెదము. (నిష్క్రమింతురు)



సావిత్రీ పరిణయము

రంగము—మందిరము

[ప్రవేశము—అశ్వపతి, మాళవి]

అశ్వ:—చెలియా! మన సావిత్రి కన్యకు వివాహప్రయత్నము నకై ఏబదిమూడు రాజుల పటముల తెప్పించితిని. ఇందు తగినవాని మెచ్చుకొనమనెదను.

మాళ:—నాథా! ఇప్పటి కాలమునందు వారలకు నచ్చవలయునుగదా! (అశ్వపతి నిష్క్రమించును)

[ప్రవేశము—సావిత్రి, చెలులు]

చెలు:—అమ్మా! ఇదిగో నీ పత్రిక.

19 కల్యాణి—చతురశ్ర

వందనమోరాశి-మా సుందరముగా కల్యాణి॥ వం॥ సందియంబు లేనిక అపనిందలు మాపైవచ్చును॥ వం॥ 2 సిలవేసి నీకోరకు పూలవనము జేరి చెప్ప-నీలుగానికోరెక్కగోరె చాలునమ్మ నీకోలుపు॥ వం॥ 3 నిద్రబోయి మేల్కాని నీ పుత్రిక నొంక పటము దెచ్చి-ముద్దాలించుచు నాముగంచు మోసబుచ్చిపోయెనని॥ వం॥ 4 కలలో నే నితని తోను కాపురంబు జేస్తినను చు-విలపించుచు మా పల్కులు విన దయ్యెను నీకుమారి॥ వం॥ 5 ఒద్దని చెప్పిన మేము వప్పుకొనము యేమిసేతు-బుద్ధిజెప్పుకోవమ్మపోవుచుంటెబప్ప జెప్పి॥ వం॥ 6 రామదాసుకవినేలిన-దేవునిపై నానబెట్టి-కోమలి మా సావిత్రి కానిపట్టు పట్టెనమ్మ॥ వం॥

అమ్మా! మాకు సెలవా! మేముబోవుచుంటిమి. (నిష్క్రమింతురు)

మాళ:—బాలా సావిత్రీ! చెలులతో పోట్లాడితివా! ఇట్టి కొంటెములు చెప్పిరి.

సావి:—(సిగ్గు నభినయించి మాట్లాడకుండును)

మాళి:—నిద్రలో యేమియో పలవరించి అట్లు చెప్పియుండ గోలు. పుత్రీ! మీ జనకుడు పిలచెను నీ వచ్చెదవని చెప్పిన యిప్పుడే వచ్చెద నని యెద్దియో తెచ్చుటకై వెళ్లెను.

[ప్రవేశము—అశ్వపతి చిత్రపటములతో]

సావి:—జనకా! వందనములు. నన్ను పిలచితివా?

అశ్వ:—పిలచితిని యిటురమ్ము. చూచితివా! ఈ భూవలయంబున గల రాజుల సందరిపటములు దెప్పించితి. ఇందు నీ కిష్టమైనవాని కోరుకొనుము. (పటముల వేర్వేరజూపుచు, ఒక్కొక్కరి నామములు జెప్పును)

20 శైలాంగు, హిందుస్తానీ, తోడి—ఏకతాళము

అశ్వ:—

పల్లి॥ ఎన్నుకొనుముశాల-నీ యిలపతులందరిలోన॥ ఎన్ను॥

అను॥ కన్నియ నీమదినచ్చిన కాంతుం డెవరో జూపుము॥ ఎన్ను॥

చర॥ మత్స్య మగధ నేపాళా మాళవేశులీరు-కొంకణ కోసల బర్బర
పాంచాలురు వారు-అంగ వంగ కళింగాది అవనిపతులువీరు-సింధూ
పుళిందాయూ చైనవాసులారు-ఇందున నీ కిష్టమైనవారిని జూపుము
దెచ్చెద॥ ఎన్ను॥

సావి:—జనకా! చూడుము యీపటము. తెచ్చెదవా! కోరుకొన్నవాని?

2 తెచ్చెదవా జనకా నేమెచ్చికోరుకొన్నవరుని॥ దె॥ స్వేచ్ఛముగా
నీపల్కులు నిశ్చయమా-పటమిచ్చెద॥ తె॥ నిశ్చయముగ ముల్లో
కము లెచ్చుటవెదకినగాని-స్వేచ్ఛముగా యితనిబోల్చ మెచ్చునైన
లేరు-ప్రచ్ఛన్నముగా జూచిన పురుషులె మోహించెదరు-పచ్చవిల్తు
కన్నను బల్ హెచ్చుగుఅందమువాని॥ దె॥ (పటమిచ్చును)

అశ్వ:-ఎవ్వనిదీపటము-ఈనవ్వు మొగము సోయగము॥ఎవ్వ॥ నవ్వులకిటు
ప్రాసితివా-నరుడేనా యీపురుషుడు॥ ఎవ్వ॥ భూపతి పుత్రుల
నందరిబోల్చి తెచ్చితీని-తాపసి బాలుండేమో తెలియదా యెనికను-
ఏపురమో వివరింపుము వేగముగా దెల్పెదను॥ ఎవ్వ॥

సావి:-విన్నవించెదాను-ననుగన్న జనకసీలోను॥వి॥ మన్నింపుముసీముద్దుల
కన్నియకోర్కెనుదీర్పుము॥ వి॥ నిన్నరాత్రి కలలో యీ వన్నె
కానితో జేరి-కన్నులు లేనట్టి వృద్ధతాపసులనువారి-కెన్నొనోప్పు వుప
చారము జేయుచుండునట్లుగాను-కన్నులార జూచినట్లు కలగని
మేల్కాంచితిని-అన్యుల నేవరియింపను అరమర లేదికను-ధన్యుడు
శ్రీరామదాసు దైవము సాక్షిగసీలో॥ విన్న॥

21 జైలాంగు, సారంగ—అటతాళము

అశ్వ:-పసికూన యిటుగోర భావ్యము నీకుదికి-వశమౌన కలగన్న వానీ
దెచ్చుటకు॥ పసి॥

సావి:-జనకా నీపల్కులు చిత్రాములాయే-మనరవికులధర్మ మేమాయె
పోయె॥ జన॥

అశ్వ:-వసుధలో జూచిన వానిగోరుమునీవు-కనుగాయ తెలియక యిటు
లాడెదావు॥ పసి॥

సావి:-అన్నా మాటను తప్పకన్నా యిక దోషాము-ఉన్నాద రఘువంశ
మున బుట్టితిని॥ జన॥

అశ్వ:-అందాని పండ్లాకు అర్రుచాచగనేల-నందాన యికమాను నా
ముద్దుబాలా॥ పసి॥

సావి:-వందానమిదె నీకు వద్దానబోకు-ముందుకోరిన వాని మగడిక నాకు॥జ

మాళ:—అమ్మాయీ సావిత్రీ! మా పల్కులు విని యీ
పటములగల రాజుల నెన్నుకొనుము. వీర లందముగా లేరా! తలి
దండ్రుల మాట వినవా? నిను మేము పాడుజేసెదమా! ఒక్క పిల్లని

మేము ఎంతో గారముగా జూచుకొనుచుంటిమి.

సావి:—

గీ॥ వేయిజెప్పగనేల నా విభుడతండు గాక యన్యులకొరను కన్నతల్లి
మనకులంబునధర్మంబునున్నగలపినూటదప్పటజెల్లునేమానవతికి॥

కావున నా కతడేవరుడుగాని యితరుల నే వరియింపను. ఇదే నిశ్చయము.

[ప్రవేశము—నారదుడు]

22 అడుగుకీర్తన, దర్బారు—ఆదితాళము

నారాదపహానివచ్చె నపుడు-నుద్రేశునిసభకు॥ నా॥ 2 నారాయణ యని నామును దలచుచు-సోకేనాకికభోజన మనుచును॥ నారా॥ 3 వింతలువెదకూచు-సంతసమున-శ్రీకాంతునిబొగడుచు-కరతంబు రతో॥ నారా॥ 4 హరిగోవిందని అడుగులు వేయుచు త్వరితముగా ముల్లోకముదిరుగుచు॥ నారా॥

అశ్వ:—మునివరా! వందనము. ఈ యాసన మలంకరింపుడు. (నమస్కరించును) అమ్మాయీ సావిత్రీ! మునివరునకు నమస్కరించుము. (సావిత్రి నమస్కరించును)

నార:—సుఖీభవ. సౌభాగ్యవతీ పుత్రపౌత్రాభివృద్ధిరస్తు. చిరంజీవి చిరంజీవి. రాజా అందరూ క్షేమముగాయుండెనా! మీ సావిత్రీకన్యకు వరుని వెదకితివా! ఇంకనులేదా?

అశ్వ:—దేవా! సమయమునకు మీ రాకచేత నే ధన్యుడనైతిని. నా కోర్కె ఫలించెను. వివాహప్రయత్నము జేయుచుంటిని గాని, ఒక సంశయముగలదు. అది యెద్దియనిన చెప్పెదవినుడు.

23 ఆదితాళము—కేదారగౌళ

అశ్వ:—

ధన్యుడనైతిని తాపసివర మీ-దరిశనభాగ్యము నాకులభించెను॥ద॥
2 పావనమయ్యెనుమద్గృహమునుమీపాదముసోకినయంతలోననే॥ధ

3 కర్మములెల్ల నుదొలగెనాకు ఈ మర్మము దెల్పుము మానిచంద్రమా॥
4 కన్యగర్తె నని కడుమోదంబున-కల్యాణంబును జేయనెంచ-నే
నన్యుల గోరనటంచును తెల్పి అందగానిపటమిచ్చెను నాసుత॥ ధన్య॥
5 కల్లగాను మీరెల్లప్పుడు యీ ముల్లోకంబులు దిరుగుచుందురు-
ఎల్లలోకముల మీకు దెలియని యంశము లేదని విన్నవించితి॥ ధన్య॥
6 ఓమహాత్మ శ్రీరామదాసకవి-నీమహత్వమిది దాసుడయ్యెను-
స్వామినీదురాకచేత కోర్కె- సఫలమయ్యె-సౌఖ్యమందుదేశము॥ ధ॥
(సత్యవంతునిపటముజూపును) ఇది నేడు మీవల్ల దెలియవలయును.

24 కీలుజ్వా—ఏకతాళము

అశ్వ:—
మానికుంజచంద్ర-మనవినుమో సుగుణసాంద్ర॥ మా॥ 2 భువన
త్రయమున మీకుదెలియనియంశములేదు సవినయముగ యీపురు
షుడు కలడో లేడో తెల్పుడు॥ మా॥ 3 మొన్నరాత్రికలగని మా
చిన్నదితని గోరియుండె-విన్నవింపుమయ్య నాకు యిత డేభూకాం
తుండో॥ మా॥ 4 సన్నుతాంగి యితనిదప్ప అన్యుల వరియింప
ననుచు-విన్నవించె రామదాసువరమునిపాదంబానా॥ మాని॥

కావున నిక్కము వక్కాణింపుడు. నా పుణ్యవశమున
దర్శనము లభించెను.

నార:—బలే! రాజా! అతడు యున్నవాడు. కాని అతనికి
నీకూతురు నిచ్చిన నీపుణ్యం బేమని చెప్పవచ్చును. ఆతనిగుణంబుల
నెన్నుటకు నా కానందము.

సీ॥ తల్లిదండ్రులె తనదైవములంచును మూపుననిడుకొని మోయునతడు
కాంతారముననుండి కష్టములకునోర్చి శాంతభావంబూనుసద్గుణుండు
పరకాంతలనుగన్న భక్తితో వారలనెల్ల తల్లులబోలె నెంచువాడు
ఆటలనుందైన హాస్యంబునకునైన నిద్రనైనను బొంక నెఱుగడతడు

గీ॥ అట్టిగుణశీలుడే నీకునల్లుడైన పుణ్యమింతని చెప్పనో భూతలేంద్ర
నలువజాలునె యెన్న నేనెంతవాడ చిలువకైన నువర్ణింపచేతనగునె?

ఆహా! అశ్వపతీ! ఈ పటమును జూచినప్పటినుండియు నాకానందం బుప్పతిల్లుచున్నది. ఏమనిన అతనినామము వినుచు, అతని గుణములనును సంతోషించునది.

గీ॥ ముజ్జగంబుల కెల్లను సజ్జనుంప శాస్త్రవిద్యల నేర్పరి యమితబలుడు
భూతలంబునగల యట్టి పుడమిపతులు సత్యవంతుని కెవ్వరు సాటిరారు॥

ఆ సద్గుణశీలుడు మాతాపితృభక్తుండై నైమిశారణ్యమున సౌఖ్యముతో నుండెను.

25 మోహన — ఏకతాళము

ఉన్నవారురాజా నీకన్నియ కతడే శోభన॥ ఉన్న॥ విన్నవింతు నతని గుణములెన్నగ నాకానందము॥ఉన్న॥ 2 కాలవశముచే రాజ్యము గోలుపోయి తలిదండ్రుల-పాలి భక్తుడై యడవుల నివసములు బడుచుండె నతడు॥ ఉన్న॥ 3 వన్నెకాని సుగుణంబులు యెన్ని చెప్ప-నీధర యాపన్నగపతి కేమొ గాని-అన్యులకశక్యంబగు నా-కన్నులున్న ఫలమాతని గాంచనిజన్మంబేలను॥ఉన్న॥ 4 సావిత్రీకన్నియ నాసత్యవంతునకు నొసగిన-హేమము రత్నముగూర్చిన యట్టులొప్ప సౌందర్యము-భూమిని నీపుణ్యమెన్న-సామాన్యులతరమా నా॥ఉన్న॥

రాజా! అయినగాని యింకొక మాట చెప్పెద వినుము. లేకున్న నాపైనుండు నావాదు.

5 శంకలేక చెప్పెద నొక సంకోచము గలదతనికి-పంకజాక్షి పెండ్లియాడ బ్రతుకునొక్క-వత్సరము-యింకా చెప్పెదవిను నీ వేమాలోచించెదవో॥ ఉన్న॥ 6 అంధకార మడవినిల్లు-అంధులతని తలిదండ్రులు-సుందరుడై తే నేమానందము తిండాకలములు-ముందు వెనుక జూచుకొనుము మోసపోకమాటవినుము॥ఉన్న॥ 7 నిజముగ నీపుత్రి

సుకృత-అజులిఖితం బెట్టున్నదో-సుజనుడైన అల్పజీవి-సౌఖ్యమేమి
రాజ-నిజముదెలిసి చెప్పకున్న-నా లోపంబౌను అ॥ మున్న॥
8 రామదాసువరదుడు ముందేమి జేయతలచెనో-చి॥ సావిత్రికీర్తిని
యీభూమిని వ్యాపింపజేయ-బ్రతుకునేమొగా నాతడు-భగవంతుని
కరుణచేత॥ మన్న॥

అశ్వ:—కటకటా! ఎంతమాట. ఎంతమాట. సావిత్రీ! వింటివి కదా? ఇదివరకు తెలియక చింతించితిమి. ఇప్పుడు తెలిసి విచారించవలయును. ఇక నీసంశయము తీరినదా? నీవు నామాటవిని యింకొక పురుషుని వరింపుము. లేకలేక కనిపెంచి నిన్నుమోహముతో గారవముతో జూచుకొనుచుంటిమి. రేపటినుంచి నీ కష్టముజూచి యెట్లోర్చగలము. బిడ్డా! బిడ్డా! నామాటవినుము.

చ॥ అడవిని కాపురంబు పతి యాయువుజూడగ వత్సరంబు యే
వవుపున సన్నుతింతునిక పట్టి! మహాంధులు నత్తమామలు
బడలికచేత డస్సెదవు బాధలనొందగ జాలవమ్మ యీ
పుడమినియేలు భూపతుల పుత్రులలో నొకవాని గోరుమా!

అమ్మా! ఈ నామాటనిని పూర్ణాయుష్మంతుని యింకొకని గోరుకొనుము.

సావి:—జనకా! ఇదియూ నీసంకోచము. కష్టసుఖములు యేవేళ కెటుమారునో తెలియ మనకు శక్యమా? అది భగవంతుని సంకల్పము. అదిగాకను

గీ॥ పుడమియేలెడి భూపతుల్ పురముఖిడచి ఘోరవిపినాళి కష్టాల గుంది మఱల
రాజ్యమేలగలేదెయీరవికులమునవలహరిశ్చంద్రులికవేయిపలుకనేల?

అశ్వ:—పోనిమ్ము. కష్టసుఖములకేమి గాని ఒక్క-సంవత్సరమునకెక్కువ బ్రతుకడట. ఈ నారదమునిపలుకులు కల్లయా? మునికి నీపై కోపమా? చెప్పుము.

సావి:—నాయెడ మునికి కోపములేదుకాని మున్ను మార్కండేయముని పదియారేండ్లవాడై మృతిబొందునన్న మాట నిజమాయెనా? ఏమో! సజీవిగానేమో? అప్పటికి భగవంతునికరుణగలుగగూడదా? చిన్నియు అననేల మునిదీవన నాకబ్బగూడదా? ఇట్టి పరమ భాగవతుని దీవన వ్యర్థమౌనా? నేనింక తప్పను.

అశ్వ:—పుత్రీ! ఎట్లయినను నాకిష్టము లేదు. నామాటవిని యీ పెంకిపట్టు విడువుము.

26 శైలాగు, కన్నడదర్బారు—ఏకతాళము

ప॥ కోర్కె మానుబాలా యిట్టి-మూర్ఖతలో బడనేలా॥ కోర్కె॥

అ॥ దీర్ఘాయుష్మంతుని యిక వేరొక్కని యెన్నుకొనుము॥ కోర్కె॥

చ॥ యేలరాజ్యమా పోనీ కాలవశము యనుకొందము కాలుపెట్ట సందులేని-కారడవిని కాపురము-చాలును యాబాలుడు యిక బ్రతుకు నొక్కవత్సరము-మాలికొడుకు దెల్పిన యీపల్కులెల్ల నిక్కవము॥ కోర్కె॥

సావి:—జనకా! ఇది యేమిచింత. నీవిట్లు పలుకుట భావ్యమా!

గీ॥ సూర్యవంశమునకు వన్నెసూనృతంబు మానవేశులకున్నదా మాను
మనువు
ఆదిగోరినవాడె నాకనుగుభర్త యొరులగోరగ నామన సొప్పదింక॥

2 మారుమనువుగలదా-మనరవికులధర్మము లేదా॥ మారు॥ నా[illegible] డింతకుముందూ-నాకతనిని బోల్చలేద॥ మారు॥ ఇష్టము లేనట్టివాని కోటివైభవములున్నను-దుష్టులవలె దోచును సంతుష్టి గల్గదికను-నష్టదవులదిరుగుచు యెన్నికష్టములు బడనున్నను-యెట్లైనను నా మగండు యతడేయని నమ్మికొంటి॥ మారు॥

అశ్వ:—

3 లేక లేక కంటి నేనీకొరకె జెప్పుచుంటి॥ లేక॥ ఒకుమారి నేచెల్పిన భూకాంతుని గోరుకొనుము-భీకరవనమున చాలా-భయము మాట

వినుము-కాకున్నను వత్సరమునకు గల్గునంట వైధవ్యము-నీకష్టము
లన్ని జూచి యెట్టులోర్వగలము మేము॥ కోర్కె॥

సావి:—

4 ఇన్ని మాటలేల-నన్ గన్న జనక నీకు మేల॥ ఇన్ని॥ ఇష్టము లేనట్టి
మగని గట్టిపెట్ట నెంచితివా-నట్టి తప్పుల భయంబనుచు నాకు బోధ
జేసెదవా-యెట్లైనను మాటదప్పదికను నామనసొప్పెను-నష్టప
వులుగానీ-నాసౌఖ్యమెల్ల బోనీ-నుమటు నాశమెల్లనున్నదో-నాకితడే
వరుడుగాని-పట్టినపట్టిక విడువను-పుట్టా రామదాసునేలు-భగవం
తుని పాదమాన॥ నూాను॥

నార:—బలే! ఏమి! ఈచిన్నదాని మనోధైర్యము. నాకానం
దముగా నున్నది. ఇంకా జూచెదగాక. ముందేమిజరుగునో తరువాత
ఆలోచించెదగాక.

అశ్వ:—నేనేమిచేయువాడ. చెప్పినవినకున్నది. కొట్ట చేతులు
రావు. భయముదోచులాగున బోధించెదను. (కోపముతో) సావిత్రీ!

ఉ॥ భూతమునోకెనా చెలులు బుద్ధినిమార్చిర నీముఖంబునన్
ధాతిట్లువ్రాసినా మఱియు దారుణపైత్యము నెక్కెకో-నా
భీతియొకింత లేద మృగభీకరబాధల నెంచలేద యీ
భూతలరాజులందరును బుద్ధివిహీనులటంచు దోచెనే!

సావి:—జననీజనకులారా! మీకిదే నావందనము. మీ కృపా
రసము నాయెడజూపి నాపల్కు లాలకించుడు. సతికి పతియేకదా
తోడునీడ. నాకు నచ్చిన పతిని నే కోరుకొంటిని. సకలైశ్వర్యము
లుండిన భర్త కురూపియైన యేమిలాభము. సుగుణవంతుడైన భర్త
నాకు లభింపనున్న మీరేల వద్దనెదరు? నాకు వైధవ్యంబు ఘటింప
నున్న మీరువద్దనిన పోవునా? నేనట్టి దురదృష్టవంతురాలనైన మీరు
తప్పింపగలరా? భగవన్మాయ యెట్లుండెనో తెలియదు. ఇక నే మాట
దప్పజాలను. మీరేమనిన సరియే.

అశ్వ:—ఏమి! నీనీతి వాక్యములు. ఎంత జెప్పినను నాపట్టినపట్టు విడువననెదవా?

27 కమాంచి—తిశ్రజాతి

పల్లి॥ పట్టిన కేలబుట్టినే—ఈనష్టబుద్ధి॥ ప॥

అను॥ ఇట్టి కోర్కె నీమనసున బుట్టెను—నీ చెలిమి పెంపునను చూచే నిన్ను జూచి కొట్టుటచే తులురాను॥ ప॥

చర॥ 2 నట్టకష్టులదిగునుచు యూ చెట్లనీడ వసియించుచు దుష్టమృగము గాధలు నీ వెట్టులసహించగలవు-కష్టంబని మదికిదోచ లేద-నీ బట్టి నట్టి పుత్రుని మనసలేద-ఇంకెట్టి వాని యుండుమనసురాద-నా దుష్టి పడెన నాంతపడి యనగాద-సృష్టిపట్టి పట్టువిడువకిట్టి అల్పజీవి గోర॥ప॥ 3 తల్లిదండ్రి పుత్రులెల్ల కల్లలుగా నెంచితివా-ఎల్ల రాజులందరు బల హీనంబని దలచితివా-అల్ల వాడె నీకుదగిన నల్లభుజనుకొంటివా-పిల్లా నీపుత్రులెల్ల విన్న-నా ఉల్లంబున కోపమెచ్చుచున్న-చెల్లున నీ విట్లి పతినబోన-మూర్ఖు రాల్లు మసలలేవు-మూర్ఖతలో బడకు చెట్టి॥ ప॥ 4 లేక లేకకంటి మంచి భూకాంతునికిత్తు పెండ్లి చేకొనుము-ఇట్టికోర్కె వద్దు-యూ భీకరవని తలపెట్టగ వద్దు-మా రాకుమారునకెల్ల నీ ప్రసిద్ధి-ఓ కుమారి రామదాసు వరమొండే మేప్రొద్దు నీ కీర్తని లోకమెల్ల నిండజేయుసుద్దుబాల॥ పట్టి॥

సావి:—జనకా! పతియే దైవంబని ఎంచువారలకు వైధవ్యము గున్నదా?

28 చక్రవాకము—ఏకతాళము

నాశముకున్నదా జనకా॥ నా॥ భాసురాంగ నాసతులకు పతివ్రతకీభువి యందున॥ నా॥ 1 ఈశుండని తనపతిని ఎన్నుకొనుచు ఈజగతిని-వాసముజేయుచునుండెడు వనితలకెన్నటికైన॥ నా॥ 2 పతిసేవయె సద్గతియని మది నమ్మినవారలకీ-క్షితిలో వైభవమేలను శీలవంతు

లకు ధరలో॥ నా॥ 3 కోరమేలనాపై నీవాపురుషుని దేకయున్న-
నీ పుత్రికజేయనున్న నిత్యవ్రతమిను జెల్పెద॥ నా॥ 4 తాపసినై కాన
కేగి సత్యవంతు గలసికొనెద-ఆ రూపవంతు డేలకున్న ఈప్రతినిక
దప్పదన్న॥ నా॥ 5 నిద్రహారములు మాని-నిష్ఠనొ బహుశ్రద్ధబూని-
సావిత్రిని నేకుకొని-సాధింతును ఇహపరసుఖ॥ నా॥ 6 రామదాసు
నేలిన యా సావిత్రీదయను మద్రభూమీశునిగర్భంబున బుట్టిన కోమ
లినై తే-సేవించెద సత్యవంతు జేచ్చెద నే సత్కీర్తిని-అటుగాదా నే
తపమొనర్చి అందెద నా ముక్తిపదము॥ నా॥

సూర్యచంద్రులసాక్షిగా ఇదిగో నా ప్రతిన వినుము.

ఉ॥ పెక్కులికేల సాత్వసుతు పెండిలిజేయకయుండునేని యే
దిక్కున నున్న నే వెదకి దేహము నర్పణజేతునున్న నా
చక్కనతండ్రి వల్లనన సౌఖ్యములెల్లను బాసి వానినై
ప్రముక్కెద కోరిభక్తిగొని మోక్షపదంబున కేగెదన్ తుదిన్॥

అదియునుంగాక ఇంకను వినుము నా కఠినమాటలు.

(గంభీరస్వరముతో)

ఉ॥ మద్రపురంబు నశ్వపతి మాళవిదేవికి నేకపుత్రినై
నిద్రనుగన్నవాని కిల నేనొసరించెద పాదసేవ సత్
భద్రముతోడ యేలనన భావము నీశ్వరునందు జేర్చి యా
క్షుద్రపు దేహమున్ విడచి వొచ్చెద మోక్షపదంబు సౌఖ్యతన్॥

నార:—బలే సావిత్రీ! బళే. ఆహా! ఏమి నీ ధైర్యము! నీ మనోనిశ్చయమునకు మెచ్చితిని. ఇక నీ కోర్కె చెల్లును. మృత్యువునైనను జయించగలదానవు నీవు.

29 చక్రవాకము—ఏకతాళము

మెచ్చితిబాలా-నిశ్చయమగు నీభక్తికి॥ మె॥ స్వచ్ఛముగా శ్రీపతి
నినురక్షించును ముత్తైదువ॥ మె॥

రాజా! ఇక జాగుచేయకుము లెమ్ము.

2 కకుసూని సత్యనంతు గావింపుము పరిణయమ్ము. అక్షయ మగు నీ పుత్రికి ఆలస్యమాజేయకుము॥ మె॥ 3 సాళ్వరాజ్యపుత్రు నకు సౌఖ్యముతో సావిత్రిని-కల్యాణము జేసిరమ్ము-త్వరితము పైనము గమ్ము॥ మె॥ 4 అవనిలో శ్రీరామదాసుకవివరమని దయచే నీ భువనత్రయమునకీర్తినిగాంచునుమా సావిత్రీ-సవినయముగ నమ్ముము యిది-సత్యము పుత్రికకు॥ మె॥

బలే సావిత్రీ! నా కానందము. నీ కైశ్వర్యము. సావిత్రీ! ఇటు రమ్ము. నే జెప్పినపల్కులు నీ మనస్సున మరచిపోకుసుమా. సంవత్స రాంతమున నీ భర్త నెడబాయకుము. ధైర్యము విడువకుము. కాళి పూజ నుడువకుము. స్థిరకీర్తిని సంపాదించుము. సౌభాగ్యవతివిగమ్ము. అశ్వపతీ రేపు మంచిముహూర్తము గలదు. ఆలస్యముంచక పైనము గమ్ము. నైమిశారణ్యమున నున్నారు. నీ పుత్రికవ్రతము ఫలించును. నా దీవన వ్యర్థముగాదు. ఇక నాకు తడవాయెను. నే బోవుచుంటిని.

(నిష్క్రమించును)

అశ్వ:—సుబుద్ధీ! వివాహప్రయత్నము గావింపుము. పుర జనులకు దెల్పుము. మంగళవాయిద్యాది భేరీమృదంగనాదంబులతో, మేళతాళంబులు, పరిజనంబులు, పల్లకీలను, రధ గజ తురంగాది కాల్బలములతో సిద్ధముజేయుము. జాగుచేయకుము.

సుబు:—చిత్తము.

30 అడుగుకీర్తన

మద్రాభూపాలుడు వెడలేనపుడు సావిత్రినిదోడ్కొని ॥మ॥ 2 మంత్రి ప్రధానాభటవర్గము తనవెంట నడువ బల సంతసంబుతో॥ మ॥ 3 అంగనలెల్లను హారతులివ్వగ మంగళవాద్యము మరిమరిమ్రోయగ॥ మ॥ 4 తల్లికూతురును పల్లకిలెక్కియు ఉల్లాసముతో వన

మునజేరగ॥ మ॥ 5 భూసురులెల్లను ఆశీర్వాదనజేసినుతించగ చేసెడ వెండ్లని॥ మ॥ 6 వృద్ధాంధుల సతీపతులగాంచి తన-ముద్దులపుత్రిని కోడలజేయగ॥ మ॥ 7 అల్లునికైనను మెల్లవెనకతీసి-గొల్లిద్రుములకు ధైర్యముజెప్పగ॥ మ॥ క్షేమముగా వనభూమిజేర శ్రీ రామదాసు కవివరమునిదయచే॥ ము॥

(కొంతదూరములో ఆగెదరు. బలగమెల్ల అంకుంచి)

అశ్వ:—సుబుద్ధీ! మన మిద్దరము వారలదరికేగి నచ్చెదమా? ఈ సైన్యంబెల్ల జూచిన యుద్ధమునకై వచ్చుచుంటిమని యూహింతురు. కావున అందరు యిచ్చటనుండుము.

సుబు:—రాజా! ఆజ్ఞ ననుసరింతు. (నిష్క్రమింతురు)



రంగము—పర్ణశాల

[ప్రవేశము కొంతదూరములో సత్యవంతుడు గొడ్డలి భుజమున నిడుకొని]

సత్య:—ఆహా! నేడెంతసుదినము. ఇల్లువెడలినప్పటినుండియు శుభసూచకములు గోచరించుచున్నవి. కారణమేమియో గదా!

గీ॥ ఇల్లువెడలిన కుడికన్ను దెంతో యదరె కోవెలలు గానమున్ సల్పి కూయుచుండె
భుజములుప్పొంగె సంతోషముదయమయ్యె యేమిజరుగగనున్నదో యీదినంబు॥

(ఆలోచించి) ఏమి! నా వెఱ్ఱిభ్రమలు. నేనంత అదృష్టవంతుడనా! నావంటివాని కాదరశపట్టునాయిక. అతి దరిద్రునకునాలోచనమెందను సామెతగా నాకిట్టి యూహ లేల?

సీ॥ కంటకావృతమైన కాంతారమునయున్న వారలకెక్కడి వైభవంబు
శత్రులమనునోడిసంపదల్ గోల్పోయి యుంటిమియుబనువాని కేమిశుభము

అంధులౌ పితరుల నడవిని బెట్టిన మూర్ఖుని కెక్కడి మంచితనము
కష్టాలన్ గొట్టుచు కాయకసరలోన్ గడపెడువానికి కలదె ఘనము
సీ॥ కొండగుహాలందు కాపుర ముండువాని క్రూరమృగముల మధ్యను
[illegible]మువాని
కేమి నావంటి హీనున కేమి జయము తేలగనైరి నాకిపు డిట్టిభ్రమలు॥

(నలుదెసలు బరికించి) ఆహా! ఇదియేమి వింత. ఈ కాంతా
రంబున భేరీమృదంగ నాదము వినవచ్చుచున్నది. ఆ! తెలిసినది. మాకు
శత్రుండైన చిత్రకేతుడు చతురంగసేనా సమేతుండై నాపైకి యుద్ధము
నకు వచ్చుచున్నాడు. ఇదే నిశ్చయము. (గంభీర స్వరముతో) ఓరీ!
దురాత్మా! రమ్ము. రమ్ము. నీ పరాక్రమ మెల్ల జూచెద. నీ రూపు
మాపెద. వృద్ధులపై దండెత్తుట నా ప్రతాపము. ఈ సత్యవం
తుడు నీపాలిట కాలుండై కాచుకొనియున్నాడు. రాజ్యమును గొని
తనివిదీరక మాపై వచ్చుచుంటివా? నీ మదం బణగించెద. వృద్ధ
ఘాతకా! రమ్ము. రమ్ము.

ఉ॥ క్రొవ్వున నింత యిన్ని పనులు గావలి చేతను బూనియుంటి నే
నివ్వని సీమ పక్షులకు నేడిదె మాంసముటంచు రక్తముల్
బువ్వగ జేసి మాంసమును భూతచయంబుల కెల్ల విందుగా
నివ్వది కేల రమ్ము తల దారుణ ఖడ్గహతిన్ వధించెదన్॥

ఓరీ! ద్రోహీ! పాపభయంబు లేక వృద్ధుల నడవిపాలు జేసితివి
నేడు దొరకితివి.

ఉ॥ భీతి యొకింత లేక కడు భీకర కానల నున్నవారిపై
ఖ్యాతి యటంచు గర్వమున క్రౌర్యము బూనియు వచ్చుచుంటివా
పాతక నిన్ను గూల్చి ధర పట్టము తండ్రికి గట్టుకుండినన్
యీ తరి సత్యవంతునకు యింక నుజీవము లాశయుండునే॥

సావిత్రీ పరిణయము

[ప్రవేశము కొంతదూరములో అశ్వపతి, సుబుద్ధి]

సత్య:—ధైర్యలక్ష్మీ! సన్నిధానమాయెను. పరాత్పరా! నీవె దిక్కు. (పరికించి చూచి) ఆహా! వీరలెవ్వరోగాని వినాయకులై వచ్చుచుండిరి. యుద్ధమునకు వచ్చువారలు కారు. నేననుభవించు కష్టములనుబట్టి శత్రువులని యేమిరో నిందించితిని. కోపము పాప మొనగదను పెద్దలపల్కులు వ్యర్థములౌనా? అయినను తెలిసికొని యెదగాక. (గొడ్డలి భుజముపై నిడుకొని నిలుచును)

అశ్వ:—(సమీపించి) అయ్యా! సాళ్వదేశాధిపుండైన ద్యుమత్సేనుడు యీవనమునందు ఎక్కడనుండెనో తెలియునా?

సత్య:—ఆ! తెలుసును. గాని వారలెందుకు?

అశ్వ:—అయ్యా! చెప్పెదను. నీనామమేమి?

సత్య:—నన్ను సత్యవంతుడని పిలుతురు.

అశ్వ:—నీవాతని కుమారుండవేనా? వారలజూపెదవా?

సత్య:—చూపెదను. గాని

31 తైలాగు, జంగ్లా—ఆటతాళము

ఘనులెవరుమీరు-యీవనభూమికిలా వచ్చినారు॥ఘన॥ మనమునా సంశయమువిడచి-మనియదేమొదెల్పుమయ్యా-వినయముగ మీనామ మేదియో వేగముగ వివరింపవేడెద॥ ఘను॥

అశ్వ:—

వినుమయ్యబాలా-దెల్పెదనింక అనుమానమేలా॥ విను॥ వనమునా మీరుండిరని విని వచ్చితిని ఒకకార్యమునకై-జననిజనకూ లెచ్చ టుండిరో జెప్పుమా సత్యవనసుజూపుమ॥ విను॥

సత్య:—

అక్కడికేల నీపల్కులూ బల్-టక్కరిచాలా! నిక్కముగ మీ నామమేదియొ-చక్కగా వివరింపు రాజ్యము యెక్కడుండెనో

కార్యమేమో వేగదెల్పుము వారిజాపెద॥ ఘను॥

అశ్వ:—(ఇక దాచనేల) మద్రదేశమేలు అశ్వపతి నాపేరు. ఇతను నామంత్రి.

అశ్వ:—

4 వేయ్యేలనినను పుత్రప్రీశేకు విద్యారాజాన॥ వెయ్యో॥ నెయ్య
ముగ మాకన్యను నీకిచ్చెదను ఇచ్చితిమి నెయ్యమునకై గాను
మాపై కరుణజూపుము పరమపురుష॥ విను॥

సత్య:—

5 నమ్మ్యాగబాలా-నీవల్కులూరా బల్ నమాయమా భూపాలా॥ నమ్మా॥
దినమ్మకీనై వనముదిరుగుచు-తిండితిప్పలు లేనివానికి దండిరాజుల కన్య
నిచ్చి పెండ్లి జేయుట పట్టిమాటా॥ ఘను॥

అశ్వ:—

6 మున్నూడగాను-మీమేలుగోరెడి యున్నాడనేను॥ దు॥ కష్టములు
గట్టెక్కె మీపుట్టా రాముందాసు వరమును-అష్టసంపదలిచ్చి
బ్రోమను ఆపవాతెల్లాను వొలగును॥ విను॥

సత్య:—అయ్యా! అట్లయిన మాజననీజనకులజూపెదనురండు.

(అందరు నడచెదరు)

రంగము—పర్ణశాల

[ప్ర)వేశము సాళ్వపతి, భద్రాంగి]

ద్యుమ:—హా! దైవమా! మాకష్టములింకతప్పునా? సుకుమారుండైన సత్యవంతుని శ్రమలు జూడలేకుంటిమి.

[ప్ర)వేశము సత్యవంతునితో అశ్వపతి, సుబుద్ధి]

సత్య:—జనకా! వీరలెవ్వరో కాని మీతో మాట్లాడుటకై వచ్చినారు.

సావిత్రీపరిణయము

ద్యు:—నాయనా! వారలకు తగుమర్యాదలుగావించితివా? అయ్యా! కూర్చుండుడు. (అందరు కూర్చుండెదరు)

ద్యు:—మహాత్మా! మీరలెవ్వరోగాని మాపై దయయుంచి. యీ కాననములకు వచ్చినకారణమేమి? మిమ్ము పూజించుటకు శక్తియంతంబులైన లేవు. మాపూర్వకర్మమేమనవచ్చును. ఏమో యీకష్టము భరించుచుంటిమి. నేటికింతధన్యులమై మీదర్శనభాగ్యము లభించెను. అయ్యా! కార్యమెద్దియో వినగోరెద. సెలవిచ్చెదరా? మహాత్ముల దర్శనంబున మీరాక మాకు లభించుట మా పుణ్యవశముననే ఆ భగవంతుడు మిమ్ముల జూపెను.

అశ్వ:—అయ్యా! విచారించకుడు. కష్టసుఖములొక్కరీతి నుండునా? రాత్రింబగళ్లవలె మారుచుండును. భగవత్కృపచే తొలగును. బ్రహ్మలిఖితంబు దాటరానిది ఎవ్వరికైనను. ఏమిచేయుదుము. అయ్యా! వినుడు. ఇకదాచనేల? వచ్చినకార్యము దెల్పెదను. నేను మద్రదేశమేలు అశ్వపతి యనువాడను. ఇతడు నామంత్రి. మీరలవధరించి మీకుమారుడగు సత్యవంతునకు మా సావిత్రియను కన్యనిచ్చి వివాహము చేయుటకై వచ్చినాను. సుబుద్ధీ! నీ వరిగి సావిత్రిని, మాదేవిని దీసుకొనిరమ్ము. (సుబుద్ధి నిష్క్రమించును)

32 కైలాగు, జంగ్లా—ఆదితాళము

అశ్వ:-మద్రాభూపాలుడనూ-నామంత్రియితడు॥ నేను॥ వృద్ధులారయికె
దాచనేల సేవిమ్మువ్రాయవచ్చినాడ మీకు॥ మ॥ మీకుసుతుడు
సత్యవంతునకు మాముద్దుకూతునిచ్చి పెండ్లిజేయగ మోదముతో
వచ్చినాము నిజముగ-మాటనమ్ముమానవేశ లెమ్మా॥ మద్రా॥

ద్యు:-2 ఆహా నేడేమీవింతా-ఆశ్చర్యము దోచెను॥ ఆహా॥ బాహు
బలముగల్గువార లనేకులుండ హాస్యమాడవస్తివ॥ ఆహా॥ పండ

మంచ ముండ యిల్లు లేకను-మొండి కత్తి కొండగృహాల కాపుర
ముంచు వానికేటి పెండ్లి-కపటపు పల్కులింక చాలు పొమ్ము రాజా॥అ॥
అశ్వ:-విన్నవింతు నిజము నా సుపుత్రిక-మొన్న రాత్రి స్వప్నమందు
మీదగు చిన్నవాని గాంచి కోర నారదవాని దెల్పె మీరలున్న తావు-
కన్నియ యంగో వచ్చినాడనదుగో చిన్ని గాల మీదు ముద్దుకోడలు॥ము॥

[ప్రవేశము సావిత్రి, మాళవి, సుబుద్ధి, కొందఱు బ్రాహ్మణులు]

అశ్వ:—బావా! ఇదిగో! చూడుడు. నామాట త్రోసివేయకుము వీరికోడలు సావిత్రి. (చూపును)

ద్యుమ:—బావా! ఆది శేషసమాకే యీకష్టములనుభవించుట దుస్తరముగానుండెను. అయినను మాకు తప్పదు. అనుభవించక యేమి చేయుదుము. అతిసుకుమారి నీపుత్రిక సహించునే? పటికశోషాటు బంగారమునకు అగ్నివేడి యను సామెతగా మమ్ములగురించి నీ పుత్రికయు శ్రమపడవలయును. కావున

33 సీల్వా—ఏకతాళము

తాళలేదు బావా మీ బాలిక యీ కాననమున॥తాళ॥ వేళకుభోజన
ముండదు-మొండకానలకు నోర్వదు-రాళ్ల నెట్లు నడువగలదు రవ్వం
తయు శ్రమకోపదు॥తాళ॥ 2 పంచభక్ష్యములుభుజించి పవ్వళించు
మృదుశయ్యల-మంచములోన రానేలను అంచయూననిద్రించున॥తా॥
3 ఇంటనడుమ నీమె కాళ్లుమంటలెక్కు-సట్టి బాల-కంటకములు-కరకు
రాళ్లు కాలు మోపు శక్యమౌన॥ తాళ॥ 4 చిలుకలకో వెలపల్కుల
కులికిపడేదు యీకాంతా-పులి కేకలు విన్నంతనె భీతిల్లును వనము
నందు॥ తాళ॥ 5 జంటగూడి చెలికత్తెలు నెంటనెపుడు విడువకుండు-
ఒంటరియై కారడవుల వసియించున మీ బాలిక॥ తాళ॥ 6 రామ
దాసువరదుడు యిక యేమి జేయనెంచెనో మీ సావిత్రీకన్యక మాధర్మ
దేవతైవచ్చెనో॥ తాళ॥

అశ్వ:—బావా! అందు కేమియు సందేహము లేదు. కష్టసుఖములకోర్చియే కోరుకొనెను.

ద్యుమ:—మీ మనసునకు నచ్చితే నాకొప్పిదమే కాని అయిన యిప్పటి కాలమున వారలకు నచ్చవలయును గదా! మా తనయుని అభిప్రాయమేమో మాకు అనుకూలమైన దగునని తోచుచున్నది. కుమారుని నడిగెదనుండుము.

అశ్వ:—ఎట్లయిన తప్పకూడదని నా యభిప్రాయము. మిమ్ము కోరి వచ్చితిమి గదా!

ద్యుమ:—సత్యవంతా! విను! నీ యభిప్రాయము. సమ్మతించెదవా? లేదా మంచిదైనను చెప్పగలిగినను నీ సుభాషితము. మీ దంపతులకు గలియుటయే మా కానందము.

సత్య:—జనకా! మీ యాజ్ఞ మీరెదనా! మీ యభిప్రాయమే నా సమ్మతము.

సుబు:—సిరి వచ్చిన మోకాలడ్డు వారలుందురా? స్వీకరించినట్లే సూచించుచున్నాడు. అయ్యా! ముహూర్తకాలము సమీపించుచున్నది. ఆలసించరాదు.

నార:—వనితా! [illegible] మీ అత్తగారిని పిలువుము. (వెడలిపోవును)

భద్రా:—(చేతులెత్తి సావిత్రిని చూచి) సావిత్రీ! నీ సౌందర్యము చూచుటకు భగవంతుడు నాకు నేత్రంబులు లేకుండ జేసెను. నీమృదు వాక్యంబులు వినియైన సంతోషించెదను. అమ్మా! సుకుమారివి అడవిని వసియించుట కష్టము.

ద్యుమ:—బావా! లగ్నము నిశ్చయించెదమా?

అశ్వ:—లగ్నము నారదమునియే నిశ్చయించెను. బ్రాహ్మణోత్తములారా! వివాహప్రయత్నము జేయుడు. లగ్నము సమీపించెను.

(బ్రాహ్మణులు సావిత్రీసత్యవంతులను కూర్చుండబెట్టి వివాహరీతి జరిపెదరు)

2 బ్రాహ్మ:—సత్యవంతా! ఈ పుష్పమాలిక సావిత్రి కంఠమున ధరింపుము. అమ్మా! ఇది నీవుకూడా అట్లే చేయుము.

(ఇద్దరును చెప్పినరీతి చేసెదరు)

3 బ్రాహ్మ:—నాయనా! ఈ మంగళసూత్రము నీ భార్య మెడలో కట్టుము. (అట్లు చేయును) అమ్మాయీ! ఈ యుంగరము నీభర్త వ్రేలున ధరింపుము (అట్లు చేయును)

బ్రాహ్మ:—ఏమోయి! సుబ్బంభొట్లు! నీవు పెళ్లికుమార్తె తరుపా! పెళ్లికుమారుని తరుపా?

సుబ్బం:—రామసిద్ధాంతి! ఇద్దరికీ మనమే కదటోయ్! చేయిస్తే సంభావన పుచ్చుకుంటాము.

(తగుకొలది మంత్రములు చదివి పెళ్లి చేతురు)

బ్రాహ్మ:—(దంపతులను లేవనీసి అగ్నిహోత్రములకు నమస్కరింప జేతురు) సత్యవంతా! మీదంపతులిద్దరు దోసిళ్లొగ్గి యుండండి. (అందరికి అక్షంతలు ఇచ్చును) అయ్యా! ఆశీర్వచనము చదువుడి!

(బ్రాహ్మణు లందరు ఆశీర్వచనము చెప్పుటకు ప్రారంభింతురు)

ఉ॥ వాసవభోగ సౌఖ్యమును వారిజలోచనువంటి బిడ్డలున్
రాసులు పెక్కు భాగ్యమును రత్నకిరీటము రాజ్యభోగముల్
భాసిల పుణ్యదంపతులు భద్రపదంబున సుస్థిరంబుగా
నీశుడొసంగ సౌఖ్యముల నెల్లపుడున్ ధర వెల్గగావుతన్॥

అందరు తథాస్తు. తథాస్తు.

అశ్వ + ద్యుమ:—దీర్ఘాయుష్యమస్తు.

ద్యుమ:—మహాత్మా! ఇదంతయు భవదనుగ్రహమేగదా!

పురో:—మీయదృష్టమని తలంపుము. అయ్యా! మాసంభావనలు దయచెయ్యండి.

బ్రాహ్మ:—మహారాజా! బీదబ్రాహ్మణులము చాలాదూరము నుంచి ఆశపడివచ్చేము. కనిపెట్టుకొని యుంటిమి.

(సంభావన లివ్వ పుచ్చుకొందురు)

అశ్వ:—అయ్యా! తమరు వివిదికినడచి ప్రయాణసన్నాహం చెయ్యండి. (బ్రాహ్మణులు నిష్క్రమింతురు)

మాళ:—అమ్మాయీ! సావిత్రీ! ఇక నీపతినికూడి సౌఖ్యముగానుండుము. నీకోర్కె చెల్లించుకొంటివి. అమ్మా! తలిదండ్రులకు అత్తమామలకు నీవు కీర్తినిదెమ్ము. తల్లీ!

34 డైలాగు, ఫీల్వా—ఆదితాళము

ప॥ జయమగునోపుత్రి-మాకు సెలవిమ్మా సావిత్రీ॥ జయ॥

అ॥ దయయుంచుము పతినికూడిసౌఖ్యముం-సుగుణగాత్రి॥జయ॥

చ॥ వనమునకాపురమని నీవేసటనొందకుమమ్మా-వినయముగా పను లెల్లను-వేగంబున జేయుమమ్మా-చనుచుంటిమియని మాపైచాలగ నలుగకుమమ్మా॥ జయ॥

సావి:-2 అరగుచుంటిరాతల్లీఅతి వేగమురాక మ్రొ॥ అ॥ నిరుపేదనుగొరి ననుచు నీమనమున చింతిల్లకు-పరమాత్ముడు గలడు తోడు భయము లేదు యిక నాకు-నిరతముననుగూర్చి యింతమాత్రిచు నీవగవబోకు-పురుషునికంటెను సౌఖ్యము భోగ మేలఅతివలకు॥అ॥

మాళ:-3 ముద్దులకూతురనీపతి-భద్రముతో నుండవమ్మా॥ ము॥ ప్రొద్దుట మేల్కొని ముందుగ-పతికి మ్రొక్కుచుండవమ్మ-వృద్ధాంధులు అత్తమామల శ్రద్ధతో గాపాడవమ్మ-పెద్దల కెదురాడబోక-ముద్దుగనీవుండవమ్మ-నిద్రనైనసావిత్రినినీవెప్పుడు మరువకమ్మ-బుద్ధులెల్లవినుస్త్రీలకుగుణమేభూషణమమ్మా-పురుషునికంటెను దైవముపరికింపగ లేడమ్మా-స్థిరముగుకీర్తిని దెమ్మా-పరమపతివ్రత గమ్మా-మరువకు మీపల్కులు ముమ్మాటికిసత్యముసుమ్మా॥ము॥

సావి:-4 రవివంశపుధర్మముకు నే రవ్వంతయుమరువనమ్మా॥రవి॥ సవినయముగ మసలుదు నీ సంతోషము మానవమ్మ-యేవిధమగు అను

ధ్యానము నీమదిలోనుంచకమ్మా-కోమలతుపూజించుచు ఏత్రా
గాంచెదనమ్మా-సావిత్రీపూజను నేచక్కగ జేసెదనమ్మానమ్ము
నాక త్తమానమువిూకంటెను మొక్కవమ్మా-కోమలులకునిత్యము-
పతిసేవయె సద్వ్రతమమ్మా॥ రవి॥

సూళ:- లేక లేక కనిపించితి-ఓకుమారి యెట్లువిడతు॥ లేక॥ భీకరవన
మున నీవు భీతిజెందెదావేమో-నాకిక నీసుందరమగు-కోకిల
పలుకుల ముచ్చట-చేకొని ననుగారవించు చెలియ లెవ్వరిక
నచ్చట-నీకై నే తపమొనర్చి నవమాసము-మోసికంటి-ఆకటి
దాహములు దీర్చి అతిముద్దుగ బెంచుకొంటి-నాకాళ్లా పట లేదు
నందనరో విడచిపోవ॥ లేక॥

సావి:—

జంట బాయనమ్మా-నీ కంటెనికెడి బెట్టకమ్మా॥ జం॥ పుట్టింటను ఆడపిల్ల
యెట్లుండునమ్మాయమ్మా॥ జం॥ తలిదండ్రుల విడచినీవు మా తండ్రికి
యెట్లో స్తివి-ఇలలో గల నడతలన్ని వినలేదా-నీ వెరుగవ-తెలియని
మూర్ఖతలో బడి-చింతించగనేలనీవు-పలువిధముల నా కొరకైవల
పోయకుమమ్మా-తలిదండ్రులు సోకింపగజయము లేమసుమ్మానీభయ
ము విడువుమమ్మా అనయము శ్రీరామదాసు వరనుడెసాయము
సుమ్మా-తప్పక మము బ్రోచునమ్మ చనివేగమె మళ్లిరమ్మా-దయ
యుంచుముమాయమ్మా॥ జ॥

అశ్వ:—సత్యవంతా! సూర్యచంద్రులసాక్షిగా, పంచభూతముల
సాక్షిగా, అగ్నిసాక్షిగా జెప్పుచుంటిని. నాయనా! నాకు మీ యిద్దరు
సమానులే గాని ఈ సుకుమారి-

సీ॥ సావిత్రిదేవికి సాష్టాంగముగ మ్రొక్క కాంతకు మేనెల్ల కందిపోవు
పూజచేయుటకుతా పువ్వులుగోయంగ పాలతికి చేతులుపొక్కులెక్కు
దర్భదరికేగి తా ధూపార్పణము జేయు చేడెకు మేనెల్ల చెమటబట్టు
ప్రతిదినంబును కాళిభజియించుటకికి నాయలివేశ చాలనాయాస మొందు

సావిత్రీ పరిణయము

[illegible]సుకుమారా! నిట్టులీయడవియందు నప్పగించెద నేనింక వహ్నిసాక్షి
భారమంతయు నీది యేపరమపురుష స[illegible] సావిత్రి నిదె గొను సత్యవంత॥

35 కైలాగు, కిల్వా—ఆదితాళము

అశ్వ:—

పల్లవి॥ చేకొనుమా సత్యవంత - మా కొమారి నప్పగింత॥ చేకొ॥

అను॥ శ్రీకర [illegible] పుర [illegible] నీయు [illegible]॥ చేకొ॥

చర॥ [illegible]
ఈ కోకిలవాణికి [illegible] - [illegible] సావిత్రికి - [illegible]
జేయుటకే యీ సుకుమారికి చేసె [illegible] - [illegible]
నంను నీ చేతికున జూపెదనో - చేసి [illegible] పెంచితిని। చేకొ॥

సత్య:—

2 చింతించగవలదు - మీ కాంతకేమి భయము లేదు॥ చిం॥ [illegible]
కష్టుల మీ పుత్రిని చేకొంటినో మామా॥ చిం॥ [illegible]
యీ అటవియందె నా [illegible] - వృద్ధులైన తలిదండ్రుల నొక నేత్ర
ముగా జూతును - మున్[illegible]ల భార్యను రెండవనేత్రముగా జూచెదను -
శ్రద్ధతోడ యీ బాలకు - సౌఖ్యము నే [illegible] - [illegible]
నేడు మగా అగ్నిసాక్షిగాను॥ చిం॥

అశ్వ:—

3 అంధకారమునకవిద్ధ - అంధులు నీ తలిదండ్రులు॥ అం॥ సందేహాం
బావెను మీ కెంతో అతి సుకుమారులు॥ అం॥ గుండుచుంటి
నేనందుకు ఘోరాటవి బహుబాధలు - నొందుచు మీరుండగ నా
డెందంబొప్పుట లేదు - సందననొసగిన వాడను నా కేమియుపాల్పొ ను -
ఇంతులకొక ఆలోచన యుంపనితోచెను నాకు॥ అంద॥

సత్య:—

4 తెలియగతరమాన యా పలువ యెట్లు విధియించెనో॥ తెలి॥
ఇలయే లేడి భూమీశులు యిడుములు బడలేదమున్ను॥ తెలి॥ యిన

శ్రీ హరిభజన నాటకము

కులమున హరిశ్చంద్రు డిడిచినభూమి కరుగలేద-నలదమయంతు
కంటెను-మేము [illegible] కాలము [illegible] తప్పింపగతరమా
యన్యాక్తైనను-పలువిధ [illegible] త్సాహింతును॥ [illegible]

[illegible]:—— [illegible] తప్పించుటకు మన
[illegible] గాని [illegible]. [illegible]:——

5 పిల్ల [illegible]॥ పిల్ల॥ కల్లగాదు
[illegible] తరలి
వచ్చి [illegible] వేలుకొనుము-
పిల్ల [illegible] నాను నీ [illegible] రమ్మా
నీ [illegible]॥ పిల్ల॥

[illegible]:——

6 చాలుచాలు [illegible] యిది మేలు [illegible]॥ చాలు॥
ఇట్ల [illegible] నేమానుడ [illegible]॥ చాలు॥ పుట్టితినే
[illegible] శత్రుని తల పట్టి
[illegible] నీ పట్టిని [illegible] రాణి [illegible] సెదాను-నీ కీర్తి
[illegible] ఆ [illegible] రామదాసు [illegible]
[illegible] నే [illegible] నిప్పు-ఇ
[illegible] నాకు॥ చా॥

ఉ॥ పుట్టితి సూర్యవంశమున [illegible] నుతించ హాస్తమున్
బట్టితి విల్లునస్త్రంబును బాహుబలంబును జూపి శత్రులన్
గొట్టిద రాజ్యలక్ష్మికిని [illegible] యనంగ నీ
పట్టిని రాణి జేసెదను పాటియె [illegible] భూవరా!॥

అదియునుంగాక అన్ని ధర్మంబులు [illegible] నీవిట్లనవచ్చునా

గీ॥ ఇనకులంబునబుట్టితి [illegible] పుట్టి [illegible] మొప్పా
భార్య [illegible] పాట్లుబొందుచున్న చేసు [illegible]

సావిత్రీ పరిణయము

సత్య:—సూమా! ఈ సత్యవంతుడు నీ రాజ్యమున శాసించు
ను కాదు. అత్తవారింట యిల్లరిక మునుటకంటె ప్రాణంబులు
దుట సౌఖ్యము. ఇట్టి నీచకార్య మెందైన గలదా?

అశ్వ:—అయ్యా! నీవు కోపింతువని దెలసిన నేననెదనా!
ల్లుడైనను నీవే. కూతురైన ఒకతే. మీ తలిదండ్రికి కూడ నంతియే
నని నా కెవరు సహాయములేక కోరితిని. అంతియేకాని నీవు నూరు
నవు కావంటినా! నీ చిత్తముఇక బావా మాకు సెలవిచ్చెదరా?

ద్యుమ:—బావా! మీదర్శనభాగ్యంబు మరలఎప్పుడులభించునో.

మాళ:—వదినా! మేము వెళ్ళివచ్చెదను.

భద్రా:—వెళ్ళిరండి.

అశ్వ:—సత్యవంతా! మాకు సెలవా?

సత్య:—అట్లనే మేము దిగబెట్టుదుము.

మాళ:—సావిత్రీ! పతితోగూడి సౌఖ్యమందుము.

(అందఱు నిష్క్రమింతురు)

సావిత్రీపరిణయము మొదటిభాగము

సంపూర్ణము.

మంగళహారతి

నాదనామక్రియ—ఆదితాళము

హారతిగైకొనుమా—మమ్మాదరించి॥ హార॥

సారసలోచన సన్మునిపాలన—నేరములెంచకుమా నీకిదే జయ॥ హార॥

భక్తులపాలన పాపవిమోచన—బంగరుపళ్ళెమునా—జయమంగళ॥ హార॥

ఘనముగ మారెడుశాకవాస మము గాపాడగరమ్మా నీ[illegible]యు॥ హార॥

రామదాసకవిపాలా—ఆర్తారక్షణ చేకొనుమా కర్పూర॥ హార॥

మావద్ద దొరకు పుస్తకములు [illegible]న కాశించు

శ్రీహరిభజనకు, నూతనభజనకు యుపయోగించున పాణంబులు వరసలు మార్చుకొనిన హరికథకూడా చెప్పవచ్చును. వద్య రచనములు కలిపి ఇందు కొన్నికీర్తనలువదలివేసిన అర్థముసరిపోవు. డ్రా డ్రామాలోకూడా వేయవచ్చును.

చదువరులకు చిన్నబాలురకైనను సూక్ష్మముగా యుండును. నవరసాలంకారములతో అందరికి తేటతెల్లముగా తెలియు సీనరీల

శ్రీహరిభజన నాటకములు

పుట్టా రామదాసు గారిచే రచియింపబడినవి.

పాదుకా పట్టాభిషేకము	రు 0--10—0
సావిత్రీ పరిణయము	0—8—0
సావిత్రీ విజయము	0—8—0
సత్యభామ గర్వభంగము	0—2—0

గయోపాఖ్యానము }
కుచేలోపాఖ్యానము } అచ్చులోనున్నవి.

వీ. పీ. ఖర్చులు కొనువారే భరించవలెను.

వలయువారు:—

పుట్టా రామదాసుగారు, మారేడుబాక

మండపేటపోష్టు, తూర్పు గోదావరిజిల్లా.

(అని వ్రాయవలెను)

పా॥ N. B. ఈ వరసలు తెలియనివారు మాకు వర్తమానము భక్తశిష్యులుగాని నేనుగాని నేర్పుటకురాబడుదురు. ఈ పుస్తకముల ఘనమ్మనలుగాని, పద్యములుగాని మా ఆర్డరులేనిది యెవ్వరు రామ నను మా నష్టమునకు బాధ్యులగుదురు.